ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

28.6.2025
శనివారం Saturday
సంపుటి (volume): 1
సంచిక (Issue): 28
పేజీలు : 16
Pages : 16
వెల రూ. 2.00
Published from : Hyderabad
Circulated to : Telangana

## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789



## పీవీ సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

**జయంతి సందర్భంగా స్మరించుకున్న రేవంత్‌రెడ్డి**

మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు.

02



## తెలంగాణ ప్రభుత్వానికి
# హైకోర్టు నోటీసులు

### మున్సిపల్ ఎన్నికలు ఎందుకు ఆలస్యం?
### ఎందుకు నిర్వహించట్లేదో కారణం చెప్పాలి

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మున్సిపల్ ఎన్నికలను సకాలంలో ఎందుకు నిర్వహించట్లేదో కారణం తెలపాలని నోటీసుల్లో పేర్కొన్నది. రాష్ట్రంలో ఈ ఏడాది జనవరి 26తో మున్సిపల్ పాలకవర్గాల పదవీ కాలం ముగిసింది. ఈ నేపథ్యంలో" ఎన్నికల నిర్వహణ విషయంలో దాఖలైన పిటిషన్లపై హైకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా జాప్యంపై కారణాలు తెలపాలని ప్రభుత్వానికి నోటీసులు ఇస్తూ తదుపరి విచారణను వచ్చే నెల 11వ తేదీకి వాయిదా వేసింది.




02

## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

**ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు**

## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

అహ్మదాబాద్ వేదికగా క్రీడా పోటీల నిర్వహణ వివరాలు వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా



.. వివరాలు 4లో




02

### సమస్యలపై స్పందించకుంటే
# 30న ధర్నా

**తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ ప్రకటన**

తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించకపోవడంతో ఈ నెల 30 నుంచి ధర్నా చేపట్టనున్నట్టు తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ నేతలు వెల్లడించారు.

## టెన్త్ అడ్వాన్స్‌డు సప్లిమెంటరీ ఫలితాలు విడుదల



.. వివరాలు 2లో



## ప్రజాప్రభుత్వం అభివృద్ధికి
# కట్టుబడి ఉంది

02

హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి
ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు

## అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం


**క్యాంటీన్ల పేరు మార్పుపై బండి ఆగ్రహం**



02

## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

ఇంధనం నిలిపివేసేందుకు సర్కార్ సన్నాహాలు



.. వివరాలు 4లో



# ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్

**అనవసర నేతలను విచారిస్తున్న సిట్**

ఫిర్యాదు చేసిన తనను మాత్రం దూరం పెట్టారు
దుబ్బాక నుంచే ట్యాప్ అయినట్లు పలుమార్లు ఫిర్యాదు
మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు వెల్లడి

02



# నిన్న జూరాల.. నేడు మంజీర

### సర్కార్ అసమర్థతకు నిదర్శనం
### మాజీమంత్రి కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్ :** జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకానితనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్

మిగతా 3 లో

## సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకం

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి
సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



03

# పీవీ సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

## జయంతి సందర్భంగా స్మరించుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,జూన్27 :** మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# సమస్యలపై స్పందించకుంటే 30న ధర్నా

## తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ ప్రకటన



**హైదరాబాద్,జూన్27 :** తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించకపోవడంతో ఈ నెల 30 నుంచి ధర్నా చేపట్టనున్నట్టు తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ నేతలు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం టీ జూడాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసాక్ న్యూటన్ ఓ ప్రకటన విడుదల చేశారు. స్టైఫండ్ చెల్లింపులో జాప్యం, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, బోధనా సిబ్బంది కొరత, స్కాలర్‌షిప్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులో ఆలస్యంపై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రం అందజేసిన ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 30 నుంచి చేపట్టిన ధర్నాలో రాష్ట్ర వ్యాప్తంగా జూడాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# టెన్త్ అడ్వాన్స్‌డు సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

**హైదరాబాద్,జూన్ 27 :** తెలంగాణలో సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఉత్తీర్ణతా శాతము 73.35గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలకు మొత్తం 42,834 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 38,741 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 28,415 మంది విద్యార్థుల ఉత్తీర్ణులయ్యారు. బాలురు సాధించిన ఉత్తీర్ణతా శాతము 71.05, బాలికల ఉత్తీర్ణతా శాతము 77.08గా ఉంది. బాలికలు, బాలుర కంటే 6.03 ? అధికంగా ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో జనగామ జిల్లా అన్ని జిల్లాల కంటే 100 శాతము ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. సంగారెడ్డి జిల్లా అన్ని జిల్లాల కంటే అతి తక్కువ ఉత్తీర్ణత శాతము అనగా 55.90 సాధించి చివరి స్థానములో ఉంది. ఫలితాల కోసం ఈ లింక్ పై క్లిక్ చేయండి.

# అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

## క్యాంటీన్ల పేరు మార్పుపై బండి ఆగ్రహం



**హైదరాబాద్,జూన్27 :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి

బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

## ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు




**హైదరాబాద్,జూన్27 :** తెలంగాణ హైకోర్టు ంచలన నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ ఐఏఎంసీకు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది. హైదరాబాద్ రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లో నే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నాయన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు శుక్రవారం వెలువరించింది.

# ప్రజాప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది

## హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

## అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి

## ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు




**సిద్దిపేట,జూన్ 27 :** హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజనీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్ట్‌లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 'రెండు సంవత్సరాల కింద ఇదే వేదిక మీద బడి పండగ జరిగింది. అప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , కేబినెట్ మంత్రుల సహకారంతో శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ తరగతులు ఈ సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నాయి. రూ.82.00 కోట్లతో 150 పడకల ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేశాం. రూ.77.20 కోట్లతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుంచి నాలుగు వం-సల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేశాం. నూతనంగా 11.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాం. ఫేజ్ 1 త్వరలోనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు జరుగుతున్నాయి. నన్ను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా. హుస్నాబాద్‌ని అభివృద్ధి అన్నిరంగాల్లో ముందుంచుతా. ఇక్కడికి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పంట పెట్టుబడి సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నవడ్లకు రూ.500 బోనస్ ,రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 250 పడకల ఆస్పత్రి, కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేశామని అన్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ వస్తే గౌరవెల్లి ప్రాజెక్ట్ వస్తుందని హుస్నాబాద్ అభివృద్ధి జరుగుతుందని ఆనాడే పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తుచేశారు. రూ.77 కోట్లతో హుస్నాబాద్ నుంచి సుందరగిరి వరకు ఫేజ్-2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. 'సుందరగిరి నుంచి కొత్తపల్లి వరకు రూ.80 కోట్లతో నాలుగు వరుసల రహదారి వారం రోజుల్లో మంజూరు అవుతుంది.. దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుభరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం. ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మొదటి తేదీన జీతాలు ఇస్తున్నాం. రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం. గత కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. ఒక్క ప్రాజెక్ట్ నిర్మించలేదు. గత ప్రభుత్వం పదేళ్లలో గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు. ఇప్పుడు పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా పూర్తి చేస్తున్నారు..త్వరలోనే పంట పొలాలకు సాగు నీరు అందిస్తాం. మీరు కలలు కన్నా హుస్నాబాద్ అభివృద్ధికి మేము అంత అండగా ఉంటాం. రాష్ట్రాన్ని విడగొట్టి హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క వార్డు మెంబర్ కూడా లేరు. తెలంగాణ కోసం సోనియా గాంధీ అక్కడ పార్టీని త్యాగం చేశారు. హుస్నాబాద్‌లో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేవి చాలా ఉన్నాయి. మేము అంతా అండగా ఉంటాం. వచ్చే ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్‌కి లక్ష ఓట్ల మెజారిటీ రావాలి. దాదాపు 15 కిలోమీటర్లు ర్యాలీ చేసిన మీకు ధన్యవాదాలు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడం.. ఫారెస్ట్ అనుమతులు అయిపోయాయి... కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయి. బండి సంజయ్ హుస్నాబాద్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకాలేకపోతున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బండి సంజయ్ సహకరిస్తారని ఆశిస్తున్నాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. హుస్నాబాద్‌ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి అండగా ఉంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తమ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందని అన్నారు. రహదారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ లాంటివి ,ఇందిరమ్మ ఇళ్లు , ఎన్నికల కోసం బీఆర్ఎస్ హయాంలో వదిలేసిన ప్రతి పనిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ప్రాజెక్ట్‌లు ఉన్న జిల్లా ఇక్కడికి ఇన్‌చార్జి మంత్రిగా వచ్చానని తెలిపారు. తమ ప్రభుత్వానికి ఇబ్బంది అయిన నిన్నటి వరకు రూ.40 వేల కోట్లు రైతులకు ఇచ్చామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 'వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేశాం. అధికారం కోల్పోయిన వారు మమ్మల్ని విమర్శిస్తే అర్థం లేదు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతున్నాం. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం. ఎకరాకు లక్ష రూపాయల దిగుబడి వచ్చే పంట ఆయిల్ ఫామ్. కోతులకు వర్షాలకు నష్టం జరిగే పంట కాదు. తెలంగాణ భూములు ఎడారి భూములు కాదు అన్ని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి. ఆయిల్ ఫామ్ ఎకరాకు రూ.50 వేలు అంతర పంటలకు డబ్బులు ఇస్తున్నాం.ఆయిల్ ఫామ్‌కి దిగుబడి వచ్చేలా చేస్తాం. హార్టికల్చర్ పంటలు పండించండి.. మా ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుంది. పొన్నం ప్రభాకర్ అందరిని శాసించే మంత్రి. పొన్నంకు కేంద్ర పెద్దలతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. హాస్పిటల్, ఇంజనీరింగ్ కాలేజ్, గౌరవెల్లి ప్రాజెక్ట్‌లు మాత్రమే కాదు. ఇక్కడి ప్రజలు అడిగిన పనులు మూడేళ్లలో పూర్తి చేస్తాం. మంత్రి పొన్నం బడుగు వర్గాలకు ఆదర్శంగా ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్

## అనవసర నేతలను విచారిస్తున్న సిట్

## ఫిర్యాదు చేసిన తనను మాత్రం దూరం పెట్టారు

## దుబ్బాక నుంచే ట్యాప్ అయినట్లు పలుమార్లు ఫిర్యాదు

## మెద్ బిజెపి ఎంపి రఘునందన్ రావు వెల్లడి



**హైదరాబాద్,జూన్27 :** దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిదగుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించు కోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇందిరమ్మ పేరు చెబితే ఎమ్జ్గ÷న్సీ గుర్తుకు వస్తుందనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మేయర్ దృష్టి పెట్టాల్సింది కుక్కల బెడద, సమస్యలపైన కానీ పేర్ల మార్పు మీద కాదు అంటూ హితవుపలికారు. పథకాల పేర్లు మార్చడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పితే ఇళ్ళు లేని వాళ్లకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు సవాల్ విసురుతున్న.. ఇళ్లులేని వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని నిరూపించాలన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికైనా వెళ్లి పరిశీలించాలన్నారు. 'కవిత ఎవ్వరూ.. కవిత బీసీనా. అధికారంలో ఉన్న పదేళ్లు ఎందుకు బీసీలు గుర్తుకురాలేదు. బీసీలకు అధ్యక్ష పదవి, ఎల్పీనేత పదవులు ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా? మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తే.. రాజ్యాంగ సవరణ చేస్తాం' అని ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 28 జూన్ 2025 హైదరాబాద్


# సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకం

### కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి

### సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



**సంగారెడ్డి,జూన్27 :** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ పనులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక తెలంగాణ సాగునీటి రంగం సంక్షోభంలోకి వెళ్తున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డిది అని ధ్వజమెత్తారు. బనకచర్లపై పీపీటీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. డైవర్షన్ కోసమే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని మండిపడ్డారు. 2016 ఎజెండా మినిట్స్‌పై రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రా కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని.. తెలంగాణకు ఆమోదయోగ్యం లేకుంటే ఒప్పుకునేది లేదని 2016 మీటింగ్‌లో ఆయన చెప్పారని గుర్తుచేశారు. బనకచర్లపై కేంద్ర జలశక్తి మీటింగ్‌లో ప్రభుత్వం తెలంగాణ వాదనను గట్టిగా వినిపించాలని డిమాండ్ చేశారు. విషయం లేకనే.. సీఎం రేవంత్ రెడ్డి బూతులు ఎత్తుకున్నారని వ్యాఖ్యలు చేశారు. బేసిన్‌కు బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ఎంపీల మీటింగ్ ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పోరేషన్ ఏర్పడలేదని, టెండర్లు పిలివలేదని చెప్పుకొచ్చారు. చేతులు కాలినాక.. ఆకులు పట్టుకున్న చందంగా బీజేపీ తీరుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే బనకచర్లను ఆపేలా..

కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

మంజీర డ్యాం ఆప్రాన్ వరద దాటికి కొట్టుకుపోగా, పియ్యర్స్‌ల్లో పగులు వచ్చాయి. పాలన వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు జరిగాయి. ఇవేవి ఎన్డీఎస్ఏకు కనిపించవు, వినిపించవు. మేడిగడ్డ కుంగిన వెంటనే ఎన్డీఎస్ఏకు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రాజెక్టుల ప్రమాదాలు ఎందుకు కనిపించడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. మేడిగడ్డలో 85 పియ్యర్స్ ఉంటే అందులో ఒక పియ్యర్ కుంగిపోతే మొత్తం ప్రాజెక్టే కుప్ప కూలిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, ఏడాదిన్నరలో జరిగిన ఘటనలకు ఎవరు బాధ్యులు.. కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా మీరు చేసిందేం ఉంది రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. ఒక చెరువు తవ్వింది లేదు, ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు, ఒక్క ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చింది లేదు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే కొత్తగా ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని చెప్పి, ఆరు వేల ఎకరాలకు కూడా ఇవ్వలేదు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాధించిన తెలంగాణలో మళ్లా నీళ్ల కోసం, నిధుల కోసం, నియామకాల కోసం కొట్లాడాల్సిన పరిస్థితి తెచ్చావు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి! ఇప్పటికైనా కళ్లు తెరువు. తెలంగాణకు ప్రాణాధారం అయిన సాగునీటి రంగాన్ని నీ రాజకీయ అజెండాలకు బలి చేయకు. మేడిగడ్డపై దుష్ప్రచారం ఆపేసి, ఇకనైనా ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టు. తెలంగాణ ప్రజలు నీ రోత మాటలతో పాటు, నీ చేతగాని తనాన్ని గమనిస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు
### వీరి సమస్యలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం
### మాజీమంత్రి హరీష్ రావు విమర్శ

ఆటో కార్మికుల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. పటాన్‌చెరువు ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు శుక్రవారం హరీష్‌రావును కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ జీవితాలు దయనీయంగా మారాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాడాలని వారు కోరారు. సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అవి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని మండపడ్డారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12,000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని, ఇప్పుడు ఆటో కార్మికుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు.

ఆటో కార్మికులు తమ ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారని హరీష్‌రావు అన్నారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆటో కార్మికులు తమ కుటుంబాల పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఆటో కార్మికుల పక్షాన బీఆర్ఎస్ మాట్లాడిందని గుర్తుచేశారు. కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ఆటో కార్మికులకు కేసీఆర్ అండగా ఉ ంటారని హరీష్‌రావు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేసి, ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలని సూచించారు. చీఅదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏడాది రూ.12 వేల చొప్పున రెండేళ్లుగా ఒక్కో ఆటో కార్మికుడికి బాకీపడిన రూ.24 వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## నిన్న జూరాల..నేడు మంజీర



**హైదరాబాద్,జూన్27 :** జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకానితనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్


ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆఫ్రాన్ కొట్టుకుపోవడం, స్పెల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎస్డీఎస్ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయక పోవడం, నేడు ఎస్డీఎస్ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేకే పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎస్డీఎస్ఓ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌పై బురదజల్లాయి. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్‌కు వచ్చిన పగుళ్లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్–బీజేపీ నేతలు మంజీరా బ్యారేజీ పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్షగట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెల్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.

### పేద విద్యార్థుల ఆకలి మంటలు
### భోజనం పెట్టకుండా గోస పెడుతున్నారు: కెటిఆర్

ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం పెట్టుకుండా వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 'అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట .. హంస తూలికలు ఒకచోట, అలసిన దేహాలు ఒకచోట' అని కవి కాళోజీ నారాయణరావు చెప్పినట్లు తెలంగాణలో పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందాల పోటీల్లో విందులకు ప్లేటు భోజనం రూ.లక్ష, వేములవాడలో కాంగ్రెస్ సభకు ఆలయ ఆదాయంతో ప్లేటు భోజనం రూ.36 వేలు, ఒక్కో పట్టుపంచెకు రూ.10 వేలు ఖర్చు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాఠశాలలు, గురుకులాలు, విశ్వవిద్యాలయా ల్లో విద్యార్థులకు కనీసం ప్టటెడన్నం కూడా పెట్టడం లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అంటూ వందల కోట్లు దండుకునేందుకు టెండర్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉన్న గురుకులాలు, విశ్వవిద్యాలయాలలో భోజనం పెట్టకుండా గోస పెడుతున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. భావి తెలంగాణ భవిష్యత్తును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతున్నది. నాడు దేశానికి దిక్సూచిలా నిలిచిన తెలంగాణ విద్యావ్యవస్థ.. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారి విద్యార్థులను అవస్థలు పెడుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. జాగో విద్యార్థి జాగో.. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

## ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

### మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క



**ములుగు,జూన్27 :** ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷–టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

## ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళితులకు అన్యాయం

### ఇలాంటి వివక్ష గతంలో ఎప్పుడూ చూడలేదు

### బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ విమర్శలు

**హైదరాబాద్,జూన్27 :** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో దళితుల పట్ల చూపిస్తున్న వివక్ష ఆర్ఎస్పీ మండిపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా, వేణు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్‌ను ఆపేసిన ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. అంటే మీ ఏఐ లాంగ్వేజ్ మోడల్‌లో వాట్సాప్‌లో బీఆర్ఎస్ స్టాటస్ పెట్టుకుంటే, ఎస్సీలైతే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనవసరం లేదని షరతులు విధించి ప్రోగ్రాం తయారు చేసింఁడ్రన్న మాట! మరీ ఇంత చిల్లర పాలనా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీతోపాటు కేసీఆర్ ఫొటో వాట్సాప్ స్టేటస్ పెట్టినందుకు బుధవారం మంత్రి వివేక్ నిర్వహించే కార్యక్రమంలో తనకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్‌ను ఆపేసినట్టు మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా ? వేణు దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం ఉదయం పోలంపల్లిలోని తమ గుడిసె ముందు మాట్లాడారు. ఎస్సీ మాదిగ అయినందునే వివక్ష చూపి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ ఇవ్వలేదని ఆరోపించారు. ఈ విషయమై ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పంచాయతీ కార్యదర్శి సృజనను కలిస్తే.. మంత్రి పీఏ ప్రొసీడింగ్ ఆపేయమని చెప్పారని, బీఆర్ఎస్ స్టేటస్‌లు ఎందుకు పెడుతున్నారని పంచాయతీ కార్యదర్శి పేర్కొనడంతో వారు కంగుతిన్నారు. వాట్సాప్ స్టేటస్ పెట్టడం వల్లే మంత్రి పీఏకు ఫిర్యాదు వెళ్లిందని, అందుకే ప్రొసీడింగ్ ఇవ్వడం లేదని ఆమె తెలిపినట్టు వారు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం అర్హులందరికీ ఇందిరమ్మ ఇవ్వాలని చెప్తున్నారని, ప్రజాపాలన అంటే ఇదేనా? అని వారు ప్రశ్నించారు. ప్రొసీడింగ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.






## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం తగదు

### లబ్దిదారులకు ఇళ్ల పత్రాలు అందించిన మంత్రి వాకిటి శ్రీహరి

**మహబూబ్‌నగర్,జూన్ 27 :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఏ మాత్రం జాప్యం చేయొద్దని, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా మక్తల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇళ్ల పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన ఆయన.. లబ్దిదారులు ఎంత త్వరగా పూర్తి చేసుకుంటే అంత త్వరగా అకౌంట్లలో డబ్బులు పడతాయని చెప్పారు. బిల్లులు రావు అనే భయంతో ఉండకూడదన్నారు. లబ్దిదారులు నిర్భయంగా ఇళు కట్టుకోవాలని సూచించారు. తన ఇళ్లు, ఆస్తులు అమ్మి అయినా సరే లబ్దిదారులకు డబ్బులు చెల్లిస్తానని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రులు జూరాలపై ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. జూరాలకు 2009లో 12 లక్షల క్యూసెక్కుల నీరు వదిలిన ఎవరికి నష్టం జరగలేదు. ఏ గ్రామం కూడా మునగలేదు. 2014–15లో రోప్ లు తెగిన ఎవరు మాట్లాడలేదు. ప్రస్తుతం 8 రోఫ్ లు తెగినవి 4 గేట్లు మరమ్మతులు చేశాం. ముందస్తు వరద కారణంగా ఇంకా మరో 4 మరమ్మతులకు ఆటంకం కలిగింది. జూరాల డ్యాం కట్టింది కాంగ్రెస్ పార్టీ. డ్యాంకు వెళ్ళే రోడ్డు కూడా వేసింది కాంగ్రెస్ పార్టీనే. 2017 లో 51 రోఫ్ లు మార్చినారు అప్పుడే ఏమి ప్రమాదం జరగలేదు. ఈ రోఫ్ లు మరమ్మతులు చేసుకోవడం నిరంతర పక్రియ. కాంగ్రెస్ పార్టీ హాయంలోనే అన్ని ప్రాజెక్టులు నిర్మించాం. కాంగ్రెస్ పార్టీ హాయంలో నిర్మించిన ప్రాజెక్టులు 400 సంవత్సరాలు అయినా కూడా ఇంకా భద్రతగానే ఉన్నాయి. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కుంగిపోయినా కూడా ఎవరు పట్టించుకోలేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు పిల్లరు కుంగిపోయినా డ్యాంకు ఏమి కాలేదని కేసీఆర్ కేటీఆర్ అంటున్నారు 10 సంవత్సరాల నుంచి సంగబండ డ్యాంకి గేట్లకు గ్రీసు కూడా పెట్టలేదు. సంగంబండ 18 ఎండ్లనుంచి వెనక పడింది. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లో అడ్డుగా ఉన్న బండను పగులగొట్టి పునరావాస బాధితులకు నష్టపరిహారం డబ్బులు ఇప్పించాం. నేను గెలిచిన 18 నెలలో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం అని మంత్రి వాకిటి వ్యాఖ్యానించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

**అహ్మదాబాద్ వేదికగా క్రీడా పోటీల నిర్వహణ**

**వివరాలు వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా**



**న్యూఢిల్లీ,జూన్ 27 :** ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

## కన్యాకుమారిలో కుండపోత వర్షం

**చెన్నై,జూన్ 27 :** తమిళనాడు కన్యాకుమారి జిల్లాలో గురువారం రాత్రి నుంచి కుండపోతగా కురిసిన వర్షానికి జనజీవనం స్తంభించింది. మీనాక్షిపురం రోడ్డు, కోట్టార్ రోడ్డు, అసంబు రోడ్డు తదితర రహదారులలో మోకాలి లోతున నీరు ప్రవహించింది. విద్యార్థులు గొడుగులు పట్టుకుని వెళ్లారు. సుశీంద్రం, అంజుగ్రామం, మయిలాడి, కొట్టారమ్ తదితర ప్రాంతాల్లోనూ చెదురుముదురుగా వర్షాలు కురిశాయి. కాళికేశం, గిరిప్పారై ప్రాంతాల్లో వరద పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పేచ్చిపారై, పెరుంజాని, సిత్రారు జలాశయాల పరివాహక ప్రాంతాల్లోనూ భారీగా వర్షాలు కురిశాయి. పేచ్చిపారై డ్యాంలో గురువారం ఉదయం నీటిమట్టం 44.21 అడుగులకు చేరింది. డ్యాంలో సెకనుకు 1285 ఘనపుటడుగుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి సెకను 753 ఘనపుటడుగుల చొప్పున దిగువకు వదులుతున్నారు. పెరుంజాని డ్యాంలోను నీటిమట్టం 69.45 అడుగులకు పెరిగింది. డ్యాంలోకి సెకనుకు 900 ఘనపుటడుగుల చొప్పున జలాలు ప్రవేశిస్తున్నాయి. ఈ వర్షాల వల్ల కాళికేశం, గిరిప్పారై, తడింగారోహణం ప్రాంతాల్లోని రబ్బరు తోటల్లో అడుగులోతున నీరు ప్రవహిస్తోంది. దీనితో రబ్బరు కోత పనులు ఆగిపోయాయి.

## ఖమేనీని అంతమొందించాలని అనుకున్నాం

**ఇజ్రాయిల్ రక్షణ మంత్రి కాట్జ్ సంచలన ప్రకటన**

**టెల్‌అవీవ్,జూన్27 :** ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య యుద్ధం ముగిసింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణతో 12 రోజులుగా సాగిన యుద్ధానికి తెరపడింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. అయితే, ఈ యుద్ధంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతమొందించాలనుకున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. అయన కోసం తీవ్రంగా గాలించినట్లు తెలిపింది. అయితే, ఖమేనీ అత్యంత సురక్షితమైన బంగర్‌లోకి వెళ్లిపోవడంతో ఆ ప్రయత్నం విఫలమైనట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తాజాగా తెలిపారు. ఓ పబ్లిక్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాట్జ్ మాట్లాడుతూ.. 'ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతం చేయాలనుకున్నాం. ఇందుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేశాం. కానీ, అతను అత్యంత సురక్షితమైన ప్రాంతానికి వెళ్లిపోవడంతో మా కార్యాచరణకు అవకాశం లేకుండాపోయింది. ఆయన మాకు అందుబాటులో ఉండి ఉంటే.. బయటకు తెచ్చే వాళ్లం. ఖమేనీ కోసం తీవ్రంగా గాలించాం' అని కాట్జ్ పేర్కొన్నారు.

## మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

**సంస్థాగత ఎన్నికల నిర్వహణ బాధ్యతలు**

**న్యూఢిల్లీ,జూన్27 :** మూడు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల పర్యవేక్షణకు రాష్ట్ర ఎన్నికల అధికారులను బీజేపీ శుక్రవారంనాడు నియమించింది. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఈ నియామకాలు జరిపింది. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు మహారాష్ట్రకు, హర్ష్ మల్హోత్రా ఉత్తరాఖండ్‌కు, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ పశ్చిమబెంగాల్‌కు రాష్ట్ర ఎన్నికల అధికారులుగా నియమితు లయ్యారు. మూడు రాష్ట్రాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ మండలి సభ్యుల ఎన్నికలకు కేంద్రం తరపు ఇన్‌చార్జులుగా వీరు వ్యవహరిస్తారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సి ఉండటంతో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ఆయా రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది. 37 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు జరగాల్సి ఉండగా, జాతీయ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియకు కనీసం 19 చోట్ల ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుంది. ఇంతవరకూ 14 చోట్ల పార్టీ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. బీజేపీ కీలక రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లోనూ పార్టీ సంస్థాగత ఎన్నికలు ఇంకా పూర్తికాలేదు. ఈ రాష్ట్రాలకు జనవరిలోనే రాష్ట్ర ఎన్నికల అధికారులను పార్టీ నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడి పదవీకాలం మూడేళ్ల పాటు ఉంటుంది. 2020 జనవరిలో జేపీ నడ్డా పార్టీ అధ్యక్షుడి పగ్గాలు చేపట్టారు. అయితే 2024లో లోక్‌సభ ఎన్నికల కారణంగా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. కొత్త అధ్యక్షుడి నియామకం జరిగేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

## కోల్‌కతాలో మరో దారుణ ఘటన

***లా విద్యార్థినిపై సామూహిక అత్యాచారం***

**కోల్‌కతా,జూన్27 :** మెడికల్ విద్యార్థిని హత్యాచాగర ఘటన మరువక ముందే కోల్‌కతాలో మరో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. ఓ లా విద్యార్థినిపై కళాశాల ప్రాంగణంలోనే సామూహిక అత్యాచారం జరిగింది. ఇటీవల ఇదే రాష్ట్రంలో ఓ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేసిన సంగతి తెలిసిందే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కస్బాలోని సౌత్ కోల్‌కతా లా కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈనెల 25 రాత్రి ఓ విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటిరోజు దీనిపై కేసు నమోదవడంతో.. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు సిబ్బంది కాగా మరొకరు పూర్వ విద్యార్థి అని గుర్తించారు. బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి, పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై భాజపా నేత అమిత్ మాలవీయా స్పందించారు. ఈ దారుణాన్ని ఖండించిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఘోరం. లా విద్యార్థినిపై కాలేజీలో సామూహిక అత్యాచారం జరిగింది. నిందితుల్లో ఒక పూర్వ విద్యార్థితో పాటు ఇద్దరు సిబ్బంది కూడా ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయ మేమంటే.. టీఎంసీ పార్టీకి చెందిన ఓ సభ్యుడు కూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్జీకర్ భయానక ఘటనను మరవకముందే మరో ఘటన చోటుచేసుకుంది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి దారుణాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. సీఎం మమతా బెనర్జీ పాలనలో ఇక్కడి మహిళలకు భద్రత లేకుండా పోయింది. అత్యాచారం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. బాధితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు భాజపా అండగా ఉంటుంది. ప్రతి నిందితుడికి శిక్ష పడేవరకు ఊరుకోం' అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు.

## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

**ఇంధనం నిలిపవేసేందకు సర్కార్ సన్నాహాలు**



**న్యూఢిల్లీ,జూన్27 :** జీవితకాలం ముగిసిన వాహనాలకు ఢిల్లీ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఆ వాహనాలకు జూలై 1, 2025 నుండి ఆయిల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిషేధించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రెడీ అయ్యింది. అలాంటి వాహనాలకు ఇంధనాన్ని నింపకుండా ఉండేందుకు.. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆ÷ుఎఆఅ) ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరా సిస్టమ్‌ల సహాయంతో ఇంధన స్టేషన్‌లకు వచ్చే వాహనాలను పర్యవేక్షిస్తుంది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆదేశం ప్రకారం, అన్ని జీవితకాలం ముగిసిన వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ఢిల్లీలో ఇంధనం నింపడంపై నిషేధం విధించనున్నారు. కాగా, నిబంధనల ప్రకారం, వాహన యజమానులు మొదటిసారి అఫిడవిట్ సమర్పించిన తర్వాత వారి కార్లను తీసుకెళ్లడానికి అనుమతించబడతారు. కానీ రెండవసారి.. అలాంటి వాహనాలను వెంటనే జప్తు చేస్తారు. ఢిల్లీ–ఔఅఖీ ప్రాంతంలో జీవితకాలం ముగిసిన వాహనాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. నివేదికల ప్రకారం, ఢిల్లీలో జీవితకాలం ముగిసిన బైకుల సంఖ్య 62 లక్షలు ఉండగా.. నాలుగు టైర్ల వాహనాల సంఖ్య 41 లక్షలు. ఇక, ఔఅఖీ (నేషనల్ క్యాపిటల్ రీజియన్)ను పరిగణనలోకి తీసుకుంటే.. హర్యానాలో సుమారు 27.5 లక్షల వాహనాలు, ఉత్తరప్రదేశ్‌లో 12.4 లక్షలు, రాజస్థాన్‌లో 6.1 లక్షల వాహనాలు జీవితకాలం ముగిసిపోయాయి. 2018లో, సుప్రీంకోర్టు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని పార్లమెంటులో లేవనెత్తుతా

**కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలు కెళ్లాల్సిందే: కొండా**

**హైదరాబాద్,జూన్ 27 :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలుకు వెళ్లాల్సిందేనని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ నేరం తక్కువ చేసి చూడరాదన్నారు. ట్యాపింగ్ పై ఫిర్యాదు చేసినందుకే తనపై తప్పుడు కేసులు పెట్టారని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుకు వెళ్లాలన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా శుక్రవారం ఆయన సిట్ ఎదుట హాజరయ్యారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆయన్ని అధికారులు ప్రశ్నించారు. వాంగ్మూలం నమోదు చేసుకున్నారు.అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ నిరూపించేందుకు అవసరమైతే కేంద్రం సాయం తీసుకోవాలన్నారు. 'ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. మళ్లీ ఫోన్ ట్యాపింగ్ జరగకుండా ఉండాలంటే కేసీఆర్, కేటీఆర్‌కు శిక్షపడాలి. గతంలో నా ఫోన్ చాలాసార్లు ట్యాప్ అయ్యింది. దీనిపై గతంలోనూ నేను ఫిర్యాదు చేశాను' అని విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ విశ్వేశ్వర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అధికారులు కూడా గుర్తించారు. సీడీఆర్ లిస్టులో ఆయన నంబర్ ఉన్నట్లు సిట్ తెలిపింది.

## రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

**ఆర్ఎస్ఎస్ నేత వ్యాఖ్యలతో ముసుగు తొలగిందన్న రాహుల్**

**న్యూఢిల్లీ,జూన్27 :** రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాలను తీసేయాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ హోసబాలే చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి కారణమయ్యాయి. బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ ఈ పదాలను కొనసాగించడంపై చర్చకు పిలుపునిచ్చిన తర్వాత ప్రతిపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్లీ తొలగిపోయింది.' అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'రాజ్యాంగం వారికి కోపం తెప్పిస్తుంది ఎందుకంటే అది సమానత్వం, లౌకికవాదం మరియు న్యాయం గురించి మాట్లాడుతుంది. రాజ్యాంగాన్ని కోరుకోవడం లేదు? వారికి మనుస్మృతి కావాలి.' అని ట్వీట్ చేశారు. 'వారు అణగారిన మరియు పేదల హక్కులను తొలగించి వారిని మళ్ళీ బానిసలుగా చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజ్యాంగం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి లాక్కోవడం వారి నిజమైన ఎజెండా. ఆర్ఎస్ఎస్ ఇలాంటి కలలు కనడం మానేయాలి. మేము వారిని ఎప్పటికీ విజయవంతం కానివ్వము' అని అన్నారు. 1976లో రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'సెక్యులర్', 'సోషలిస్ట్' అనే పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే డిమాండ్ చేశారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమ్జ్గ÷న్సీ గురించి ఆయన విమర్శలు చేశారు.

## నిజామాబాద్‌కు రేపు అమిత్ షా

**హైదరాబాద్,జూన్27 :** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. నిజామాబాద్‌కు అమిత్ షా రానున్నారు. ఆదివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. అక్కడి నుంచి నిజామాబాద్‌కు బయల్దేరతారు. అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అలాగే, బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ తండ్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర

**హైదరాబాద్, జూన్ 27 :** భాగ్యనగరంలో జగన్నాథుడి రథయాత్ర ఘనంగా కొనసాగింది. ఇస్కాన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్, లోయర్ ట్యాంక్ బండ్ వద్దనున్న ఇస్కాన్ మందిరాల నుంచి వేర్వేరుగా ఈ కార్యక్రమాలు కొనసాగాయి. నగరవాసులు భారీగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్ ఇస్కాన్ టెంపుల్ నుంచి బయల్దేరిన రథయాత్ర మోండామార్కెట్ నుంచి వెళ్తుండగా.. మహిళలు అందమైన రంగవల్లులు వేసి జగన్నాథుడికి స్వాగతం పలికారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో వాంగ్మూలం నమోదు

**సిట్ ముందు వివరణ ఇచ్చిన కామారెడ్డి కాంగ్రెస్ నేత**

**హైదరాబాద్,జూన్27:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు దేవరాజు గౌడ్ సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారు. 2023 ఎన్నికల సమయంలో దేవరాజు గౌడ్ ఫోన్ ట్యాప్ అయ్యింది. దీంతో సిట్ అధికారుల నుంచి సమాచారం అందడంతో వాంగ్మూలం ఇచ్చేందుకు శుక్రవారం జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయనికి దేవరాజు వచ్చారు. కాంగ్రెస్ నేత నుంచి సిట్ అధికారులు స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. సిట్‌కు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం దేవరాజు మీడియాతో మాట్లాడారు. సిట్ పిలుపు మేరకు వాంగ్మూలం ఇవ్వడానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. 2023 ఎలక్షన్ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లా నుంచి పోటీ చేశారని... అదే సమయంలో తాను కూడా ఆ జిల్లా గెలుపు బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. తమ ప్రణాళికలు తెలుసుకునేందుకే ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని చెప్పారు. చట్టానికి వ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో తన ఇంటిలో అక్రమంగా సోదాలు చేశారని అన్నారు. ఎలక్షన్ టైమ్‌లో తన ఫోన్ ట్యాప్ అయినట్టు అనుమానం వచ్చిందని చెప్పుకొచ్చారు. ఆ టైంలో తనతో పాటు కుటుంబ సభ్యులు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసి ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న అసలు వ్యక్తుల్ని గుర్తించి శిక్షించాలని దేవరాజు గౌడ్ డిమాండ్ చేశారు. మరోవైపు చేవెళ్ల ఎంపీ, బీజేపీ నేత కొండ విశ్వేశ్వర్ రెడ్డి కూడా సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చారు. 2023 నవంబర్‌లో ఎంపీ ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ అధికారులు.. వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా సమాచారం అందజేశారు. ఉదయం ఎంపీ.. సిట్ కార్యాలయానికి రాగా.. ఆయన స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులకు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఎంపీ తెలిపారు. మునగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాప్ అయినట్టు సిట్ అధికారులు చూపించారని.. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చాక తన ఫోన్‌ట్యాప్ అయినట్లు కన్ఫామ్ అయ్యిందని ఎంపీ కొండ విశ్వేశ్వర రెడ్డి వెల్లడించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
28 జూన్ 2025


# జిల్లాలో 4700 ఎకరాల్లో అయిల్ ఫాం సాగు

## అయిల్పాం సాగుకు రైతులు ముందుకు రావాలి

జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యాంప్రసాద్

**నేటిసాక్షి, రాయికల్ :** జిల్లా వ్యాప్తంగా రైతులను అయిల్ ఫాం సాగు వైపు ప్రోత్సాహించడంతో ఇప్పటికి వరకు 4వేల7వందల ఎకరాల్లో రైతులు అయిల్పాం సాగు చేస్తున్నారని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యాంప్రసాద్ తెలిపారు. ఉద్యాన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధ్వర్యంలో 2025, -26 సంవత్సరానికి గాను రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో శుక్రవారం ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం ఏర్పాటు చేసారు.గ్రామానికి చెందిన రైతు నీలి మహేందర్ వ్యవసాయక్షేత్రంలో 3.ఎకరాల20గుంటలలో ఎకరాలలో అయిల్పాం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90శాతం సబ్సిడీ పై ఒక్కమొక్కను రూ.20- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80శాతం నుండి -100శాతం సబ్సిడీ అందిస్తున్నామని వివరించారు. ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ.4200లను -చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామన్నారు. జిల్లాలో



ఇప్పటివరకు 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని తెలిపారు. 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. నియోజకవర్గ ఉద్యాన అధికారి కె. స్వాతి మాట్లాడుతూ ఆయిల్ పామ్ పెట్టే రైతులకు డ్రిప్ కోసం డిడిలు కట్టిన వెంటనే సబ్సిడీ పై డ్రిప్ పరికరాలు అందచేస్తున్నామని,మండలంలోని ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి స్వాతి, లోహియా జిల్లా మేనేజర్ విజయ్ భరత్, క్షేత్ర సిబ్బంది రాజేష్,కుమార్, డ్రిప్ కంపెనీ సిబ్బంది సురేష్, తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల హక్కులకోసం ఉద్యమించాలి

## ● ఎన్పిఆర్డి ఇండియా జిల్లా అధ్యక్షులు అద్ద రాజు

**నేటి సాక్షి, నల్లబెల్లి,జూన్ 27:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో అణగారిన వర్గాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పరికి కోర్నెలు. దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి ఇండియా. వరంగల్ జిల్లా అధ్యక్షులు అద్దరాజు. ఆధ్వర్యంలో శుక్రవారం హెలెన్ కెల్లర్ 145వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అద్ద రాజు. మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ చిన్న వయసులోనే చూపు, వినికిడి కోల్పోయినప్పటికీ ఆధైర్య పడకుండా 35 దేశాలు పర్యటించి దివ్యాంగుల హక్కులకోసం చైతన్య కార్యక్రమాలు నిర్వహించారన్నారు, అనేక అంశాలపై 14 పుస్తకాలు,వేలాది వ్యాసాలు రచించిన హెలెన్ కెల్లర్ దివ్యాంగుల పక్షపాతిగాగానే కాకుండా జీవితాంతం కార్మిక హక్కులు, మహిళా హక్కులతో పాటు ప్రపంచ శాంతి కోసం కృషి చేశారన్నారు. ఆమె జీవితాన్ని ప్రతి దివ్యాంగుడు ప్రేరణగా తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం



హెలెన్‌కెల్లర్ జయంతిని అధికారింగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి ఇండియా నాయకులు వైనాల శ్రీనివాస్. బోట్ల దయాకర్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలి

## ఎ ఐ సి సి టి యూ. జిల్లా. నేత మావులూరి విశ్వనాద డిమాండ్

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** జిల్లా వ్యాప్తంగా, మరియు రాయచోటి ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు ఇవ్వాలని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో. విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నదని ఆరోపించారు. పీలేరు ప్రభుత్వ హాస్పిటల్లో శానిటేషన్ కార్మికులకు నాలుగు నెలలు అవుతున్న వేతనాలు రాకపోవడం అన్యాయం అని తెలిపారు. అప్పులు తెచ్చుకున్న సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు .జీవో నెంబర్ 549 ప్రకారం 16,000 వేతన ఇవ్వాల్సి ఉండగా, కేవలం 11800 మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. అడిగితే బెదిరించడం దుర్మార్గం అని తెలిపారు. అంతేకాకుండా 16000 ఇవ్వాల్సినటువంటి డబ్బులు 11800 ఇవ్వడంలో అంతర్యం ఏమిటని తెలిపారు. ఈ డబ్బులు కాంట్రాక్టర్ కాజేసి కొల్లగొట్టడం సరైనది కాదని తెలిపారు .ఈఎస్ఐ పీఎఫ్ అప్డేట్ కట్టడం లేదని ఆరోపించారు= ముఖ్యంగా వీక్లీ ఆఫ్ లు ఇవ్వకపోవడం, క్యాజువల్ సెలవులు ఇవ్వ



కపోవడం సరైనది కాదని ఆయన తెలిపారు. 100 పడకల ఆసుపత్రులు పేరు కు మాత్రమే అన్నారు కేవలం 14 మంది మాత్రమే పనిచేయడం వల్ల కార్మికులకు అదనపు భారం పడుతుందన్నారు .కనుక అధికారులు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. అంతేకాకుండా పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ, వేతనంలో కోత కోస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శరత్ ముంజునాద్ రెడ్డి అనే కాంట్రాక్టర్లుకార్మికుల బాధలు పట్టించుకోకుండా, కార్మికుల సొమ్మును దోచుకుంటున్న శరత్ ను అలాగే. మంజునాథ రెడ్డి లను. తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో శానిటేషన్ యూనియన్. అద్యక్షులు. రామాంజనేయులు. కార్యదర్శి రెడ్డి శేఖర్. కార్మికులు పాల్గొన్నారు.

# పోలీస్ జాగిలాల నూతన గదులను ప్రారంభం

## నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 27 :** పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం సుభాష్ రోడ్, పత్తి బజార్ కాలనీలోని పాత పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన పోలీస్ జాగిలాల నూతన గదులను (డాగ్ కెనాల్) ను పూజ కార్యక్రమం నిర్వహించి ఎస్పీ డాగ్ స్కాడ్ ఇంచార్జ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ రెడ్డిచే ప్రారంభింప చేశారు. అనంతరం పోలీస్ జాగిలాలు ఎస్పీ గారికి గౌరవ వందనం చేశాయి. ఎస్పీ గారు పోలీస్ అధికారులతో కలిసి ఖాళీ స్థలంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... నారాయణపేట జిల్లాలో పోలీస్ జాగిలాల సౌకర్యార్థం నూతనంగా 6 గదులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పోలీస్ జాగిలాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధునాతనంగా గదులను నిర్మించడం జరిగిందని ఈ సదుపాయాల ద్వారా పోలీస్ భద్రత మరియు సామాజిక సేవా సామర్థ్యం పెరుగుతుందని ప్రజలకు మరింత మె-రుగైన సేవలు అందించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. పోలీస్ జాగిలాలు పేలుడు పదార్థాలు కనుకొనడం, మర్డర్ కేసులను, మాదకద్రవ్యాలను చేదించడంలో దిట్టా అని, కేసుల ఇన్వెస్టిగేషన్లో పోలీస్ జాగిలాల సేవలను జిల్లా పోలీసులు వినియోగించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. పోలీస్ జాగిలాలకు



ప్రతిరోజు వ్యాయామం చేపిస్తూ మెను ప్రకారం సరైన డైట్ పాటిస్తూ ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, ఆర్ ఐ నరసింహ, సీఐ శివ శంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, శివ శంకర్, మద్దయ్య జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పంచముఖి వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 27 :** నారాయణపేట జిల్లాలోని ఉట్కూర్ మండల కేంద్రంలోవారాహి మాత నవరాత్రు లలో అమ్మవారిని చూసిన దర్శించుకున్న భక్తులకు సిరి సంపదలు కలుగుతాయని అంబాత్రాయ క్షేత్ర వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి అన్నారు, మండలంలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన అంబత్రాయ క్షేత్రంలో శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి ఆధ్వర్యంలో మొదటిసారి పంచముఖి వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ లోక కళ్యాణార్థమై విశ్వ సంరక్షణకై పూజలు యజ్ఞాలు అభిషేక కార్యక్రమాలు 18 మంది ఆచారుల చేత 3లక్షల 86 వేల జపము 38వేల 600 దర్పణం 18 వేల వారాహి మాత మూలమంత్రం అవనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మనీ తెలిపారు, ఈ నవరత్నాలలో అమ్మవారిని దర్శించుకున్న వారికి సర్వ శత్రు నివారణ సర్వ భాద లు నివారణ సర్వరోగ నివారణలతోపాటు సర్వసంపదలు కూడా సిద్ధిస్తాయని తెలిపారు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి భక్తులు విశేషంగా తరలివస్తున్నారని తెలిపారు,

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కి నామినేషన్



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కి రెరవ సారి నామినేషన్ దాఖలు చేసిన వెంకటేష్ యాదవ్ మండల సీనియర్ నాయకులతో కలిసి నామినేషన్ పత్రాలు పీసీసీ పరిశీలకులు క్రిస్టియన్ మైనార్టీ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కి అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతు : ఎంఎల్ఏ ఎంపీ ఎన్నికల టైమ్ లో సమర్ధవంతంగా పంచేయడం జరిగింది అదేవిధంగా తెరాస పార్టీ నీ ఎర్రవల్లి మండల పరిధిలోని గ్రామాలలో దీటుగా ఎదురుకొని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతానికి కృషి చేయడం జరిగింది అని అన్నారు మరొక్క సారి అవకాశం కల్పించాలి పార్టీ అధిష్ఠానం ను కోరడం జరిగింది

# ఎస్సి బాలుర హాస్టల్ తనిఖీ చేసిన ఎంఆర్వో రవీందర్



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండల కేంద్రం లోని ఎస్ సి బాలుర హాస్టల్ ని తహసీల్దార్ రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేసి పిల్లల బాగోగులు అడిగి తెలుసుకున్నారు

# పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన..

## జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం నందిన్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేంద్ర మాతృమూర్తి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం మరియు అదే గ్రామానికి చెందిన డాబా శ్రీనివాస్ గౌడ్ ప్రమాదవశాత్తు గాయాల పాలైన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... శుక్రవారంనాడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపాలెం ఆనంద్ గౌడ్, కొండాపురం మహానంది రెడ్డి, రామన్ గౌడ్, వీరన్న,యర్సన్ దొడ్డి గోవింద్ తదితరులు ఉన్నారు

## 'మన ప్రెస్ క్లబ్-కోరుట్ల' నూతన కార్యవర్గం ఏర్పాటు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలో వరుసగా రెండో సంవత్సరం 'మన ప్రెస్ క్లబ్' నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఎన్నుకున్నారు. మరోసారి అధ్యక్షుడిగా ఉరుమడ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా సైదు గంగాధర్,లతో పాటు. నూతన కార్యవర్గం ప్రధాన కార్యదర్శిగా.. కత్తిరాజ్ శంకర్.. ఉ పాధ్యక్షుడిగా గిన్నెల శ్రీకాంత్, గౌరవ సలహాదారులుగా కటుకం గణేష్, లింగ ఉదయ్ కుమార్, తీగల శోభన్ రావు, గంగుల శ్రీనివాస్, కోశాధికారిగా కట్టెకోల సురేష్ ను ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గానికి సత్కారం నూతనంగా ఎన్నికైన 'మన ప్రెస్ క్లబ్' కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ.. వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారి భాను శాలువాలతో సత్కరించారు. అనంతరం స్వామి వారి ఆశీస్సులు అందించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన ఇంటి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నేటిసాక్షి ప్రతినిధి వేములవాడ :** వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన గొర్రె మైసయ్య ఇంటిలో గత వారం క్రితం జరిగిన షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఇల్లు అంతా పూర్తిగా దగ్ధమైంది.ఈ విషాదకర ఘటన గురించి సమాచారం తెలుసుకున్న లింగంపేట గ్రామ వాస్తవ్యులు కొక్కుల నరేష్, కాదాసు రంజిత్,బొల్లెని మహేష్ లు కలసి ఆర్థిక సహాయం అందించారు. కొక్కుల నరేష్ బాధితుడి ఇంటిని స్వయంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. బాధిత మైసయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మనోధైర్యాన్నిచ్చారు.ఈ కార్యక్రమం లో తర్రే ఆనంద్, ఎంజాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ మూడవ మహాసభలను జయప్రదం చేయాలంటూ కరపత్రాల విడుదల



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 27 :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట మూడవ మహాసభలను జయప్రదం చేయాలంటూ శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో కరపత్రాల విడుదల కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి తిరుమల నరసింహ ఆధ్వర్యం లో నిర్వహించారు. మరికల్ మండల కేంద్రంలోని నంది ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇట్టి కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి బాల నరసింహ ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్, మండల కార్యదర్శి నాగరాజు, రాము మండల కార్యదర్శి రాము, వాళ్ల ఆధ్వర్యంలో వాల్పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఎస్సై జి నరేందర్ రెడ్డి కి ఘన సన్మానం



**నేటిసాక్షి, గన్నేరువరం( బుర్ర అంజయ్య గౌడ్) :**జంగపల్లి ఎక్స్ రోడ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గన్నేరువరం మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై జి. నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు గౌరవ అధ్యక్షులు సొల్లేటి ఆంజనేయులు, అధ్యక్షులు అనుమండ్ల మల్లేశం, ఉపాధ్యక్షులు అమ్మిగల్ల జేమ్స్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాజా గౌడ్, కోశాధికారి పిస్కా నరేందర్, సభ్యులు వంగ తిరుపతి, మహంకాళి పరశురాం,అమ్మిగల్ల పవన్,అమ్మిగల్ల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# 'నారద పురాణ ప్రవచన జ్ఞానయజ్ఞ ' కరపత్ర ఆవిష్కరణ



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో జూలై 4 శుక్రవారం నుండి జూలై 10 గురువారం వరకు జరిగే 'శ్రీ నారద మహాపురాణ' ప్రవచన కరపత్రాన్ని వాసవి కళ్యాణ భవనంలో శుక్రవారం ఆవిష్కరించారు. శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మచే కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో జరిగే అష్టాదశ మహా పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా 3వ కార్యక్రమంగా ఈ పురాణ ప్రవచనం ఏర్పాటు చేశారు. కోరుట్లతో పాటూ పరిసర ప్రాంతాల ఆధ్యాత్మిక బంధువులు ఈ ప్రవచనంలో పాల్గొని తరించాలని సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష, కార్యదర్శులు మంచాల జగన్, బట్టు హరికృష్ణ, చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్ర ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వొటారి చిన్న రాజన్న, మంచాల రాజలింగం, చలిగంటి వినోద్ కుమార్, శక్కరి వెంకటేశ్వర్, పిన్నంశెట్టి భానుమూర్తి, చౌడారపు శ్రీనివాస్, భోగ శ్రీధర్, ఎనుగందుల శ్రీనివాస్, శ్రీపాద నరసింహాచారి, బచ్చు శ్రీనివాస్, గంప శివకుమార్, రుద్ర సుధాకర్, ఎలగందుల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైతే నా ఇల్లు కూడా అమ్ముతా!

- నేను మీ బిడ్డను
- మంత్రి వాకిటి శ్రీహరి



**నేటిసాక్షి నారాయణపేట. జూన్ 27 :** కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ఇల్లు కట్టుకోలేని బీద పరిస్థితిలో ఉన్న వారికి, పేదింటి వారికి సొంత ఇంటి కల నెరవేరాలనే ఉద్దేశంతో నేడు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో మినీ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి , జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్ అనంతరం గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, మీ ఇండ్ల నిర్మాణం ఎంత త్వరగా ప్రారంభిస్తారో అంత త్వరగా మీకు మీ అకౌంట్లో బిల్లులు పడతాయని ఒకవేళ మీకు బిల్లులు పడని ఎడల అవసరమైతే నా ఇల్లు అమ్మైనా మీ ఇంటి నిర్మాణాలను పూర్తి చేసే బాధ్యత నాది అని గౌరవ మంత్రివర్యులు అన్నారు.నేను ఈరోజు మీ ముందు ఈ స్థాయిలో నిలబడి మాట్లాడుతున్న అంటే నాపైన మీరు చూపించినటువంటి ప్రేమ ఆదరాభిమానాలకు నేను నా జీవితాంతం అన్నగా,తమ్ముడిగా, కొడుకుగా మీ విధేయునిగా నిరంతరం పనిచేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో మొత్తం అభివృద్ధి రూపురేఖలు మారుపోతున్నాయి. అందులో భాగంగానే నేడు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం రానున్న రోజుల్లో సుమారు 600 కోట్ల నిధులను తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధి రూపురేఖలను మార్చి చూపిస్తానని గౌరవ మంత్రి అన్నారు ఇట్టి కార్యక్రమంలో మక్తల్ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

### పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 27 :** మరికల్ మండల కేంద్రంలోని స్థానిక వివిధ వార్డులలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి ,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ కార్యక్రమలు నిర్వహించడం జరిగినది.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిధారు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని మరికల్ పట్టణ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి తెలియజేయడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు అందరూ కూడా వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యస్. సూర్య మోహన్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమములో మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి వీరన్న ,గొల్ల కృష్ణయ్య ,హరీష్ కుమార్, కె ఆంజనేయులు, పోలేమోని రామకృష్ణ, గోవర్ధన్, జంగిడి శ్రీనివాసులు, గోపాల్ ,జె. ఆంజనేయులు, జె.రవి,పి రఘు, రామక్రిష్ణ రెడ్డి, రఘు,సత్యనారాయణ, మహమ్మద్, జె యాదయ్య, బి మోహన్, బి.వెంకటేష్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన

### ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**నేటి సాక్షి,నర్సంపేట, జూన్ 27:** నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపురం మండలం అశోక నగర్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించనున్న స్థలాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం ప్రభుత్వం ఇటీవల 200 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో పేద విద్యార్థుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి అన్ని సౌకర్యాలతో 30 ఎకరాలలో విశాలవంతమైన అదునాతణమైన భవనాలు నిర్మించనున్నట్టు తెలిపారు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థలాన్ని సేకరించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, అధికారులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జెడ్పి సిఇఓ



**నేటిసాక్షి, రాయికల్ :** విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని జగిత్యాల జెడ్పి సిఇఓ, రాయికల్ మండల ప్రత్యేకాధికారి గౌతంరెడ్డి వసతి గృహ సిబ్బందికి సూచించారు. రాయికల్ మండలం అల్లీపూర్ మహత్మ జ్యోతిభాపూలే బిసి రెసిడెన్సియల్ పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలించి సరుకుల వివరాల రికార్డులు, భోజన నాణ్యతను పరిశీలించారు. ఆనంతరం విద్యార్థులతో కలిసిభోజనం చేసారు. డైనింగ్హాల్ పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. వీరి వెంట ఎంపిడిఓ చిరంజీవి, ప్రిన్సిపల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు. కాగ రాయికల్ మండలం ఉప్పుమడుగు కెజిబివి బాలికల పాఠశాలను ఎంపిడిఓ చిరంజీవి సందర్శించారు. విద్యార్థుల భోజనాన్ని పరిశీలించి వారితో కలిసి భోజనం చేసారు.

# కేఎల్ రాహుల్ కమిట్మెంట్ అమోఘం..



భారత దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రెడ్ బాల్ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో కేఎల్ రాహుల్ జట్టులో సీనియర్ మోస్ట్ బ్యాటర్ గా నిలిచాడు. తొలి టెస్టులో సీనియర్ గా తన టెంపర్ మెంట్ ను చూపించాడు. ఫస్ట్ ఇన్నింగ్స్ లో 42 పరుగులు చేసిన రాహుల్, రెండో టెస్టులో అద్భుత సెంచరీతో (137 రన్స్)తో అదరగొట్టాడు. అయితే ఇటీవలే బిడ్డకు తండ్రి అయిన రాహుల్.. ఇంగ్లాండ్ టూర్ ను స్కిప్ చేయకుండా, తన కమిట్మెంట్ ను చూపించాడు. ఈ మ్యాచ్ లో సీనీయర్ ప్లేయర్ గా తన విలువేంటో చాటి చెప్పాడు. తాజాగా అతనిపై మాజీ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్ హేమంగ్ బదానీ ప్రశంసలు కురిపించాడు. కమిట్మెంట్ విషయంలో రాహుల్ అద్భుతమైన వ్యక్తని పేర్కొన్నాడు. నిజానికి గత మార్చిలోనే రాహుల్ ఒక బిడ్డకు తండ్రి అయ్యాడని, ఐపీఎల్ ఆడుతూ, ఆ తర్వాత ఇంగ్లాండ్ టూర్ కు ముందుగానే వచ్చాడని బదానీ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ తో మ్యాచ్ కు ముందు ఇంట్రా స్క్వాడ్ మధ్య జరిగిన గేమ్ లో నూ పార్టిసిపేట్ చేశాడని తెలిపాడు. కావాలనుకుంటే సీనియర్ ప్లేయర్ గా ఈ మ్యాచ్ ను స్కిప్ చేసి, నేరుగా తొలి టెస్టులోనే ఆడేవాడని, అయితే కమిట్మెంట్ తోనే తను జట్టుతో పాటే వచ్చాడని తెలిపాడు. ఇక గతేడాది బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఓపెనర్ గా ఆడి సత్తా చాటినప్పటి నుంచి, రాహుల్ ఇదే స్థానంలో ఆడుతున్నాడు. ఇప్పటివరకు తన బ్యాటింగ్ ఆర్డర్ పై స్పష్టత లేదు. అయితే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించడంతో తనకెంతో ఇష్టమైన ఓపెనింగ్ పొజిషన్ ను తను అస్వాదిస్తున్నాడు. ప్రస్తుత జట్టు యువరక్తంతో నిండి ఉందని, సీనియర్ ప్లేయర గా రాహుల్ వారికి మార్గదర్శకం చేస్తున్నాడని బదాని పేర్కొన్నాడు. కరుణ్ నాయర్ తప్ప మిగతా బ్యాటర్లు 30వ పడిలోపలే ఉన్నారని, ఇంగ్లాండ్ లో రాణించేందుకు అవసరమైన సలహాలు సూచనలు, మెళకువలు వారికి రాహుల్ నేర్పిస్తున్నట్లు చెప్పాడు. ముఖ్యంగా యశస్వి జైస్వాల్, కెప్టెన్ శుభమాన్ గిల్, నితీశ్ రెడ్డి, సాయి సుదర్శన్ లాంటి వారికి అందుబాటులో ఉంటూ, వారికి అవసరమైన గైడెన్స్ ఇస్తున్నాడని తెలిపాడు. మరోవైపు ఈ పర్యటనలో తొలి టెస్టులో రాహుల్ రాణించడంపై బదానీ ఆనందం వ్యక్తం చేశాడు. ఇక గతంలోనూ ఇక్కడ ఆడిన అనుభవం ఉన్న రాహుల్ మరింతగా రాణిస్తాడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గతేడాది సీని నటుడు సునీల్ షెట్టి కూతురు, మాజీ హీరోయిన్ ఆతియా షెట్టిని రాహుల్ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.

# అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసం



ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. తన జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేతో కలిసి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అండర్ 19 వన్డే సిరీస్‌లో భారత్ తరపున వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే ఓపెనింగ్ దిగారు. పరుగుల వరద పారించి.. ఇంగ్లాండ్‌పై తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. జూన్ 27న హోవ్‌లో భారత్, ఇంగ్లాండ్ అండర్ 19 జట్ల మధ్య తొలి వన్డే మ్యాచ్ జరగనుంది. దీనికి ముందు వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రేతో కలిసి 3 మ్యాచ్‌ల్లో ఓపెనింగ్ పార్టనర్‌షిప్ దిగాడు. ఆ 3 మ్యాచ్‌ల్లో, వారిద్దరూ కలిసి 81 బంతుల్లో 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సమయంలో వారిద్దరూ కలిసి 25 బౌండరీలు కొట్టారు. అందులో 5 సిక్సర్లు, 8 ఫోర్లు వైభవ్ సూర్యవంశీ.. 12 ఫోర్లు ఆయుష్ మాత్రే బాదాడు. ఇప్పటివరకు మూడు %ఖ19 ాణ×%లలో తన కెప్టెన్‌తో కలిసి 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన వైభవ్ సూర్యవంశీ.. మొత్తంగా 5 సిక్సర్లు, 20 ఫోర్లతో ఇంగ్లాండ్‌కు సవాల్ విసిరారు. హోవ్‌లో జరగనున్న %ాణ×% భారత అండర్ 19 జట్టు తరపున వైభవ్, ఆయుష్ ఓపెనింగ్ నాలుగోసారి దిగబోతున్నారు. అంతకుముందు వీరిద్దరూ కలిసి ఓపెనింగ్ చేసిన మూడు మ్యాచ్‌లు బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంకలతో జరిగాయి. ఇంగ్లాండ్ %ఖ%19 జట్టుతో ప్రారంభం కానున్న సిరీస్ అనేక విధాలుగా ప్రత్యేకమైనదని చెప్పాలి. కుడిచేతి వాటం ఆయుష్ మాత్రే, ఎడమచేతి వాటం వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ ఈసారి వీక్షకులను ఆకట్టుకుంటుంది అనడంలో సందేహం లేదు.

# త్వరలోనే టీమిండియా ఆసీస్ పర్యటన

## రోహిత్ ,కోహ్లీలు జట్టులో చేరే అవకాశం



ప్రతిష్ఠాత్మక టీ 20 ప్రపంచకప్ కు ముందు భారత జట్టు ఎక్కువగా టీ20లు, వన్డేలు ఆడడంపైనే దృష్టి సారించింది. ఈ క్రమంలోనే టీమిండియా ఆస్ట్రేలియాలోనూ పర్యటించనుంది. అక్కడ ఆతిథ్య జట్టుతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతుంది. వన్డే సిరీస్ అక్టోబర్ 19, 2025న పెర్త్ నుండి ప్రారంభమై అక్టోబర్ 25న సిడ్నీలో ముగుస్తుంది. ఆశ్చర్యకరంగా ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా వన్డే, టీ20 సిరీస్‌ల అన్ని మ్యాచ్‌ల టిక్కెట్లు అమ్ముడయ్యాయని వార్తలు వస్తున్నాయి. బహుశా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డే సిరీస్‌లో ఆడనుండడం దీనికి కారణం కావొచ్చు.వన్డే సిరీస్..

తొలి వన్డే: అక్టోబర్ 19 - పెర్త్ స్టేడియం

రెండో వన్డే: అక్టోబర్ 23 - అడిలైడ్ ఓవల్

మూడో వన్డే: అక్టోబర్ 25 -సిడ్నీ క్రికెట్ స్టేడియం

వన్డే సిరీస్ తర్వాత, రెండు జట్లు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడతాయి, ఇది అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో ప్రారంభమై నవంబర్ 8న బ్రిస్బేన్‌లో ముగుస్తుంది. టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ సిరీస్, రాబోయే టీ20 ప్రపంచ కప్‌కు సన్నద్ధమయ్యేందుకు మంచి అవకాశం.

**టీ20 సిరీస్.**

తొలి టీ20: అక్టోబర్ 29 - కాన్‌బెర్రా

రెండో టీ20: అక్టోబర్ 31 - మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్

మూడో టీ20: నవంబర్ 2 - హోబార్ట్

నాలుగో టీ20: నవంబర్ 6 - గోల్డ్ కోస్ట్ స్టేడియం

ఐదో టీ20: నవంబర్ 8 - గబ్బా క్రికెట్ స్టేడియం

**కోహ్లీ-రోహిత్ ల కోసం..**

అక్టోబర్-నవంబర్ నెలల్లో జరగనున్న ఇండియా-ఆస్ట్రేలియా వన్డే సిరీస్ కోసం క్రికెట్ అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. “సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే వన్డే, కాన్‌బెర్రాలోని టీ20ఐ టిక్కెట్లు నాలుగు నెలల ముందుగానే అమ్ముడయ్యాయి. ఇది ఈ మ్యాచ్‌లకు అధిక డిమాండ్‌ను సూచిస్తోంది. ఈ మ్యాచ్‌లు మాత్రమే కాకుండా, ఎంసిజిలో జరిగే టీ20 , గబ్బాలో జరిగే టీ20ఐలకు కూడా అధిక డిమాండ్ ఉంది” అని క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో తెలిపింది.

# వచ్చే నెలలోనే భారత్- పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్



పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ విజయవంతంగా ‘ఆపరేషన్ సిందూర్’ చేపట్టింది. ఈ మిషన్?తో భారత్ త్రివిధ దళాలు పాకిస్థాన్?పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాయి. అయితే ఆర్మీ ఉన్నతాధికారుల చర్చల అనంతరం ఇరు దేశాలు కాల్పుల విరమణకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇక భారత్- పాకిస్థాన్ మరోసారి సమరానికి సై అంటే సై అనేందుకు సిద్ధమవుతున్నాయి. అయితే పాకిస్థాన్?తో పోటీ ఈసారి బార్డర్?లో కాదు. క్రికెట్ మైదానంలో. అవును, ‘ఆపరేషన్ సిందూర్’ తర్వాత దాయది పాకిస్థాన్?తో క్రికెట్ మ్యాచ్ ఆడేందుకు భారత్ రెడీ అవుతోంది. వచ్చే నెలలోనే భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ఉంది. మరి ఈ మ్యాచ్ ఎక్కడ? ఎవరెవరు ఈ మ్యాచ్?లో ఆడనున్నారు?

వరల్డ్? ఛాంపియన్?షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నమెంట్? రెండో ఎడిషన్ జూలై 18న ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో భారత లెజెండ్స్? జట్టు పాల్గొననుంది. ఈ టోర్నీలో భారత్?కు యువరాజ్ సింగ్ నాయకత్వం వహించనున్నాడు. ఇందులో భాగంగా జూలై 20న భారత్ లెజెండ్స్- పాకిస్థాన్ లెజెండ్స్ జట్లు పోటీ పడనున్నాయి. ఇంగ్లాండ్?లోని ఎడ్జ్?బాస్టన్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. టీమ్ఇండియా లెజెండ్స్? పాక్?తో పాటు సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, వెస్టిండీస్?తో తలపడనుంది. కాగా, ఈ టోర్నీలో ఆరు జట్లు తలపడనున్నాయి. భారత్, పాకిస్థాన్?తోపాటు సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, వెస్టిండీస్ జట్లు వరల్డ్? ఛాంపియన్?షిప్ ఆఫ్ లెజెండ్స్?లో ఆడనున్నాయి. అయితే అంతర్జాతీయ క్రికెట్? నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన ఆటగాళ్లు మాత్రమే ఇందులో ఆడేందుకు అవకాశం ఉంటుంది. ఈ లెజెండ్స్ టోర్నమెంట్?ను 2024లో ప్రవేశపెట్టారు. దీని తొలి ఎడిషన్?లో భారత్ లెజెండ్స్ జట్టు విజేతగా నిలిచింది. దీనికి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభించింది. తొలి సీజన్? ఫైనల్?లో భారత్- పాకిస్థాన్ తలపడ్డాయి. ఈ మ్యాచ్?లో పాక్?పై నెగ్గిన టీమ్ఇండియా లెజెండ్స్ జట్టు ఛాంపియన్?గా నిలిచింది.

**టీమ్ఇండియా జట్టు :** యువరాజ్ సింగ్ (కెప్టెన్), సురేశ్ రైనా, రాబిన్ ఉతప్ప, మహ్మద్ కైఫ్, ఇర్ఫాన్ పఠాన్, పార్థివ్ పటేల్, వినయ్ కుమార్, హర్భజన్ సింగ్, ప్రజ్ఞాన్ ఓజా, యూసుఫ్ పఠాన్, నమన్ ఓజా, మునాఫ్ పటేల్, ఆర్పీ సింగ్, అశోక్ దిండా

**పాకిస్థాన్ లెజెండ్స్ జట్టు :** యూనిస్ ఖాన్ (కెప్టెన్), షాహిద్ అఫ్రిది, షోయబ్ మాలిక్, మిస్బా ఉల్ హక్, ఇమ్రాన్ నజీర్, మహ్మద్ హాఫీజ్, కమ్రాన్ అక్మల్, సల్మాన్ బట్, అబ్దుల్ రజాక్, వాహబ్ రియాజ్, అహ్మద్, అమీర్ సోహైల్ తన్వీర్, ఉమ్రేద్ అజ్మల్

# కొత్త రూల్స్ ప్రవేశపెట్టిన ఐసీసీ




అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నయా రూల్స్ ప్రవేశపెట్టింది. ఆటను మరింత రసవత్తరంగా మార్చేందుకు ఈ రూల్స్‌ను తీసుకొచ్చింది. వీటిలో కొన్ని రూల్స్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో అమలు కానుండగా.. మరికొన్ని జూలై 2 నుంచి అమలులోకి రానున్నాయి. ఇప్పటికే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో స్టాప్ క్లాక్ రూల్‌ను అమలు చేస్తున్నారు. స్లో ఓవర్ రేట్‌ను కట్టడి చేసేందుకు ఐసీసీ ఈ రూల్ తీసుకొచ్చింది. ఈ రూల్ ప్రకారం ఓవర్ ముగిసిన తర్వాత మరో ఓవర్‌ను 60 సెకన్లలో మొదలుపెట్టాల్సి ఉంటుంది. తాజాగా టెస్ట్ క్రికెట్‌లోనూ ఈ స్టాప్ క్లాక్ రూల్‌ను ఐసీసీ ప్రవేశపెట్టింది. ఈ రూల్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27తోనే అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. ఈ రూల్ ఉల్లంఘిస్తే అంపైర్లు రెండు సార్లు వార్నింగ్ ఇస్తారు. మూడో సారి కూడా రిపీట్ అయితే ఐదు పరుగులు పెనాల్టీగా విధిస్తారు. బ్యాటింగ్ జట్టుకు అదనంగా 5 పరుగులు ఇస్తారు. అదే సమయంలో బౌలింగ్ జట్టు నుంచి 5 పరుగులను కట్ చేస్తారు. అయితే ప్రతీ 80 ఓవర్ల తర్వాత ఈ రూల్ రీస్టార్ట్ అవుతుంది. వన్డే, టీ20ల్లో ఈ రూల్ 2024 జూన్ నుంచే అమలు చేస్తున్నారు.ప్రస్తుతం వన్డే క్రికెట్‌లో రెండు బంతులు వాడుతున్నారు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి 50 ఓవర్ల వరకు రెండు బంతులు ఉపయోగిస్తున్నారు. ఐసీసీ సవరించిన రూల్ ప్రకారం 34 ఓవర్ల వరకే రెండు కొత్త బంతులు వాడాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఈ రెండు బంతుల్లో నుంచి ఒక్క బంతిని మాత్రమే ఉపయోగించాలి. బంతుల ఆకారం దెబ్బతినకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అనివార్య కారణాలతో మ్యాచ్ 35 ఓవర్లు లేదా అంతకు లోపే కుదించితే ఒక్క బంతితోనే ఆడాల్సి ఉంటుంది. ఈ రూల్ జులై 2న జరగనున్న శ్రీలంక- బంగ్లాదేశ్ మ్యాచ్?తో అమల్లోకి రానుంది.బౌండరీ లైన్‌పై ఫీల్డర్లు చేసే క్యాచ్ విన్యాసాలపై ఐసీసీ ఆంక్షలు విధించింది. ముఖ్యంగా ఫీల్డర్ బంతిని క్యాచ్ పట్టి.. ఆ తర్వాత సమన్వయం కోల్పోయి బౌండరీ లైన్ దాటినప్పుడు బంతిని గాల్లోకి విసిరేసి మళ్లీ అందుకోవడం చేస్తుంటారు. గతంలో బౌండరీ లైన్‌పై నేలకు తాకకుండా బంతిని ఎన్నిసార్లు పట్టుకున్నా అనుమతించేవారు. కానీ ఇక నుంచి బౌండరీ లైన్ ధాటరంటే.. మళ్లీ లోపలికి వచ్చి మాత్రమే బంతిని పట్టుకోవాలి. బయట మరోసారి బంతిని అందుకునేందుకు అవకాశం లేదు. అలా అందుకుంటే సిక్సర్‌గానే పరిగణిస్తారు. ఒకే ప్రయత్నంలో బంతిని లోపలికి వేసి వచ్చి క్యాచ్ అందుకోవాలి.కరోనా సమయంలో బంతికి సెలైవా(ఉమ్మి) రాయడాన్ని ఐసీసీ నిషేధించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఈ నిషేధాన్ని ఎత్తివేసినా..అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతోంది. అయితే బౌలింగ్ టీమ్ బంతి మార్పు కోసం ఉద్దేశపూర్వకంగా ఉమ్మి రాసినా.. మార్చడం తప్పనిసరి కాదు. బంతి మార్పు అనేది అంపైర్లు తుది నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.ఉద్దేశపూర్వకంగా షార్ట్ రన్ తీస్తే.. ప్రస్తుతం ఉన్న ఐదు పరుగుల పెనాల్టీ రూల్ కొనసాగుతుంది. అయితే, ఇప్పుడు బౌలింగ్ జట్టు తదుపరి డెలివరీకి ఏ బ్యాటర్ స్ట్రైక్‌లో ఉండాలో ఎంచుకోవచ్చు. వ్యూహాత్మకంగా షార్ట్ రన్స్ తీసుకోవడాన్ని నిరోధించేందుకు ఐసీసీ ఈ రూల్ తీసుకొచ్చింది. ప్రస్తుతం నో బాల్‌కు ఫీల్డర్ క్యాచ్ పడితే.. క్యాచ్ సరిగ్గా పట్టారా లేదా? అనేది పరిశీలించేవారు కాదు. కానీ ఇకపై నోబాల్ క్యాచ్‌లను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తారు. క్యాచ్ సరిగ్గా పడితే నోబాల్ ద్వారా వచ్చే ఒక్క పరుగు మాత్రమే ఇస్తారు. ఒకవేళ క్యాచ్ సరిగ్గా పట్టకపోతే.. బ్యాటింగ్ జట్టు ఎన్ని పరుగులు తీస్తే అన్ని పరుగులతో పాటు నోబాల్ రన్ కూడా కలుపుతారు. ఎల్బీడబ్ల్యూ వికెట్ల విషయంలో ఖచ్చితమైన డీఆర్ఎస్ నిర్ణయాల కోసం స్టంప్స్, బెయిల్స్ లైన్‌ను వికెట్ జోన్‌గా పరిగణిస్తారు. ఇది ఎల్బీడబ్ల్యూ నిర్ణయాల్లో ఖచ్చితత్వం తీసుకురానుంది.గతంలో ఎల్బీడబ్ల్యూ నిర్ణయాల కోసం డీఆర్ఎస్‌లో ‘వికెట్ జోన్’అనేది స్టంప్స్ కొత్త ఊహాత్మ ప్రాంతాన్ని కలిగే ఉండేది. ఇది బంతి స్టంప్స్‌కు తగిలినట్లు సాంకేతికంగా చూపించినా.. 50 శాతం కంటే తక్కువగా స్టంప్స్‌కు తగిలితే అంపైర్ కాల్ కింద బ్యాటర్‌కు నాటౌట్ ఇచ్చేవారు. ఇప్పుడు వికెట్ జోన్ అనేది స్టంప్స్ మరియు బెయిల్స్ యొక్క అసలు భౌతిక అవుట్‌లైన్‌గా ఉంటుంది.కొత్త వైడ్ బాల్ రూల్ ప్రకారం.. బౌలర్ బంతిని వేసే సమయంలో బ్యాటర్ కాళ్ల స్థానాన్ని పరిగణలోకి తీసుకుంటారు. ఆ తర్వాత బ్యాటర్ కదిలినా ఈ స్థానాన్ని పరిగణలోకి తీసుకొనే వైడ్‌పై నిర్ణయం తీసుకుంటారు.కంకషన్ రిప్లేస్‌మెంట్ రూల్స్‌ను కూడా ఐసీసీ మార్చింది. మ్యాచ్‌కు ముందే కంకషన్ సబ్‌స్టిట్యూట్ లిస్ట్ ఇవ్వాలి. ఒక ఆటగాడు కంకషన్ గాయానికి గురై జట్టుకు దూరమైతే.. అతను మరో మ్యాచ్ ఆడేందుకు కనీసం ఏడు రోజుల విశ్రాంతి తీసుకోవాలి. ఆటగాళ్ల భద్రత, శ్రేయస్సు కోసం ఈ మార్పు చేశారు.అక్టోబర్ 2025 నుంచి ఆరు నెలల పాటు ప్రయోగాత్మకంగా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఇంజ్యూరీ రిప్లేస్‌మెంట్ రూల్ అమలు చేయనున్నారు. ఈ రూల్ ప్రకారం మ్యాచ్ ప్రారంభమైన తర్వాత మైదానంలో తీవ్రమైన గాయానికి గురైన ఆటగాడి స్థానంలో లైక్-ఫర్ లైక్ ఆటగాడితో భర్తీ చేయవచ్చు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## సమంత స్టన్నింగ్ లుక్‌కి ఫ్యాషన్ ప్రపంచం ఫిదా!

టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సమంత తాజాగా ఓ స్టన్నింగ్ లుక్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. %+ు% పవర్ లిస్ట్ 2025 ఈవెంట్‌కు హాజరైన సందర్భంలో ఆమె ధరించిన నెట్ డిజైన్ హై స్లిట్ గౌన్ లుక్‌కి నెటిజన్లు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. బ్లాక్ కాంబినేషన్‌లో మెరిసిన ఈ డ్రెస్‌కు మ్యాచింగ్ మేకప్, స్ట్రెయిట్ హెయిర్ స్టైల్ తో తన యాటిట్యూడ్‌ను మరింతగా హైలైట్ చేసింది. ఈ ఫొటోషూట్‌లో సమంత అటిట్యూడ్, కాన్ఫిడెన్స్, స్టైల్ అన్నీ కలిపి ఫ్యాషన్ మ్యాగజైన్ కవర్‌కి సూట్ అయ్యేలా ఉన్నాయి. ఆమె ఈ లుక్‌లో కేవలం గ్లామర్‌తోనే కాదు, తనలో ఉన్న స్ట్రాంగ్ వైబ్ ని చూపించగలిగింది. నెట్ మెష్ డిజైన్‌తో ఉన్న ఈ డ్రెస్సుకు స్లిట్ కట్ ఆకర్షణీయంగా ఉండి, సామంత యొక్క బోల్డ్ లుక్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. ఈ ఫొటోలు చూసిన అభిమానులు "ఈ లుక్‌తోనే మళ్లీ ట్రెండ్ లోకి వచ్చేసింది" అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# ప్రియాంక చోప్రా పోటీగా భావించేది

ప్రియాంక చోప్రా లో తనకు నచ్చిన విషయమేమీ లేదన్నారు మాజీ ప్రపంచ సుందరి యుక్తా ముఖి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ప్రియాంక చోప్రాపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రియాంక చోప్రా అందాల పోటీల్లో పాల్గొన్న టైమ్ లో తన సలహాలు, సూచనలు తీసుకుందని, అప్పుడే ఆమెతో పరిచయం ఏర్పడిందని యుక్తా ముఖి తెలిపారు. 1999లో యుక్తా ముఖి ప్రపంచ సుందరిగా గెలవగా, ఆ తర్వాతి సంవత్సరంలో ప్రియాంక చోప్రా అందాల పోటీల్లో పాల్గొన్నారు. ప్రియాంక కూడా ప్రపంచ సుందరిగా గెలిచారు. మిస్ వరల్డ్ పోటీలకు రెడీ అయ్యే క్రమంలో ప్రియాంక తనను సంప్రదించిందని, ప్రియాంక తన జూనియర్ అని, తన నుంచి పలు విషయాలను అడిగి తెలుసుకుందని, ప్రియాంక పేరెంట్స్ కూడా తన కుటుంబ సభ్యులతో మాట్లాడి కాంపిటీషన్ కు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారని యుక్తా తెలిపారు. ప్రియాంక తనను ఓ పోటీలా చూసేదని, తన వల్ల ఆమె ఫేమ్ కు డేంజర్ అని భయపడిందని, ఆమెలో తనకు నచ్చిన విషయాలంటూ ఏమీ లేవని, ఇంకా చెప్పాలంటే అసలు ఈ టైమ్ లో ప్రియాంక గురించి తనను అడగటం కరెక్ట్ కాదని యుక్తా ముఖి అభిప్రాయపడ్డారు. తన సీనియర్ అయిన జూహీ చావ్లా తాను ప్రపంచ సుందరి కిరీటం గెలిచాక మాట్లాడారని, చాలా అందంగా, ఎత్తుగా ఉన్నానని తనను మెచ్చుకున్నారని చెప్పారు. ఐశ్వర్యారాయ్, సుస్మితా తనతో చాలా బాగా మాట్లాడేవారని, వారెవరూ తనను పోటీగా చూడకుండా ఎంతో మర్యాదగా మాట్లాడేవారని ఆమె వెల్లడించారు. మిస్ వరల్డ్ గా గెలిచాక యుక్తా ముఖి సినీ ఇండస్ట్రీలోకి వచ్చి పలు బాలీవుడ్ సినిమాల్లో నటించారు. నటిగా ఆమె ఎన్నో సినిమాల్లో నటించినప్పటికీ అందరికీ వచ్చినట్టు ఆమెకు తగిన ఫేమ్ మాత్రం రాలేదు.






## గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి

### రష్మిక కొత్త పాత్రలో మైసా మూవీ



'కుబేర'తో తాజాగా విజయాన్ని సొంతం చేసుకున్న రష్మిక ఇప్పుడు మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే సినిమాతో రానున్నారు. రవీంద్ర పూలే దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. టైటిల్ పోస్ట్‌లో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి ఆసక్తి పెంచారు. ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. 'ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి'..! అంటూ నిర్మాణసంస్థ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో రష్మిక వారియర్‌గా కనిపించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. 'నేను ఎప్పుడూ కొత్తది, భిన్నమైనది, ఉత్తేజకరమైన చిత్రాలకు ప్రాధాన్యమిస్తాను. 'మైసా' అలాంటి వాటిలో ఒకటి. నేను ఇంతకు ముందెప్పుడూ పోషించని పాత్ర. ఎప్పుడూ అడుగుపెట్టని ప్రపంచం. ఇప్పటి వరకూ చేయని వెర్షన్. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే..' అంటూ రష్మిక ఈ సినిమా వివరాలు పంచుకున్నారు. ఇటీవల కాలంలో రష్మిక నటించిన సినిమాల్లో 'సికందర్' మినహా మిగిలినవన్నీ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కుబేర కూడా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె లైనప్ ఆసక్తికరంగా ఉంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న నాయికా ప్రాధాన్య చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'లో నటిస్తున్నారు. అలాగే, బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానాకు జంటగా 'థామా'తో పలకరించనున్నారు. దీనికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పుడు 'మైసా'ను ప్రకటించారు. వీటి తర్వాత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'పుష్ప2'కు సీక్వెల్లోనూ ఈ బ్యూటీ నటించనున్నారు.

## భక్తిరసాన్ని పంచిన కన్నప్ప

### నటీనటులంతా బాగా మెప్పించిన చిత్రం



మంచు విష్ణు కలల ప్రాజెక్ట్‌గా భారీ తారాగణంతో రూపొందిన...సినీ ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూసిన 'కన్నప్ప' చిత్రం ఎట్టకేలకు థియేటర్‌లో విడుదలైంది. అలనాటి కృష్ణంరాజు 'భక్తకన్నప్ప'కు విష్ణు 'కన్నప్ప'లో ఉన్న కొత్తదనం ఏమిటి... ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ తదితర నటీనటుల అతిథి పాత్రలు సినిమాకు ఎలాంటి అదనపు బలాన్ని ఇచ్చాయన్న ఆసక్తి ఆదినుంచి ప్రేక్షకుల్లో ఉంది. మహాకవి ధూర్జటి రాసిన కథ ఆధారంగా ఈ సినిమా రూపుదిద్దుకుంది. అడవిలో ఓ చిన్న గూడెంలో పుట్టి పెరిగిన తిన్నడు (మంచు విష్ణు) చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో అన్నీ తానై పెంచుతాడు తండ్రి నాథనాథుడు (శరత్‌కుమార్). తిన్నడు తన చిన్ననాట జరిగిన ఓ సంఘటనతో నాస్తికుడిగా మారిపోతాడు. దేవుడు లేడని నమ్ముతుంటాడు. విలు విద్యలో తిరుగులేని తిన్నడు తానుండే గూడెంతోపాటు, చుట్టుపక్కల గూడేలకు ఏ ఆపద వచ్చినా ముందుంటాడు. ఆ గూడేల్లో అనాదిగా ఓ ఆనవాయితీ ఉంటుంది. ఆపద వచ్చిన ప్రతిసారీ అందరూ క్షేమంగా ఉండాలని అక్కడ వెలసిన అమ్మవారికి ఒకరిని బలి ఇస్తుంటారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించి గూడెం నుంచి బహిష్కరణకి గురవుతాడు తిన్నడు. మనసిచ్చిన నెమలి (ప్రీతి ముకుందన్) అతని వెంట నడుస్తుంది. అలా నాస్తికుడిగా వెళ్లిన తిన్నడు, గొప్ప శివ భక్తుడిగా ఎలా మారిపోయాడు? తిన్నడు అలా మారిపోవడానికి కారకుడైన రుద్ర ఎవరు? తిన్నడు భక్తుడిగా మారిపోయాక తన శివయ్య కోసం ఏం త్యాగం చేశాడు? అతనికి భక్త కన్నప్పగా పేరు రావడం వెనక కథేమిటి? పార్వతీదేవి శ్రీకాళహస్తిలో జ్ఞాన ప్రసూనాంబికగా ఎలా వెలసింది?ఎవరి చూపు పడనీయకుండా వాయులింగాన్ని కాపాడుకుంటూ వస్తున్న మహాదేవశాస్త్రి (మోహన్‌బాబు)ఎవరు?తదితర విషయాల్ని హృద్యంగా చిత్రీకరించారు. నేటి తరానికి అర్థమయ్యే రీతిలో కన్నప్పను తెరకెక్కించారు. భక్త కన్నప్ప జీవిత కథ చాలామందికి తెలిసిందే. ఇదివరకే తెరకెక్కి, విజయాన్ని అందుకున్న గొప్ప కథ. భక్తి, భావోద్వేగాలే ఇందులో కీలకం. కన్నప్ప జీవితంలోని భక్తి సారాన్ని తెరపైకి తీసుకురావడంలో ఈ చిత్రం విజయవంత మైంది. ఈ తరాన్ని ఆకట్టుకునేలా బలమైన సాంకేతిక హంగులు, అడుగడుగునా ఆకర్షించే తారాగణంతో ఈ సినిమాని తీర్చిదిద్దారు. ప్రథమార్ధం సినిమా తిన్నడులోని వీరుడిని ఆవిష్కరించగా, ద్వితీయార్ధం అతనిలోని భక్తుడిని తెరపై చూపించింది. ముఖ్యంగా సెకండాఫ్ ఈ సినిమాని మరో స్థాయిలో నిలబెడుతూ, భక్త కన్నప్ప జీవితకథకి పూర్తిగా న్యాయం చేసింది. తిన్నడు బాల్యంతో అసలు కథ మొదలవుతుంది. చిన్నప్పటి తిన్నడుగా మంచు విష్ణు తనయుడు అవ్రామ్ తెరపై సందడి చేశారు. శ్రీకాళహస్తి పురాణాన్ని చెప్పే పాటలో మంచు విష్ణు కుమార్తెలు కనిపిస్తారు. గూడెంలో తిన్నడు జీవితం, అతని సాహసాలు, నెమలితో ప్రేమాయణం, మధ్యమధ్యలో పార్వతీ పరమేశ్వరుల ముచ్చట్లతో ప్రథమార్ధం సాగిపోతుంది. విరామానికి ముందు సన్నివేశాలు సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. తిన్నడుకీ, ద్వాపరయుగానికీ మధ్య సంబంధాన్ని ఆవిష్కరించే సన్నివేశాలు, కిరాతుడిగా మోహన్‌లాల్ పాత్ర పరిచయం ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతాయి. ద్వాపరయుగంలో తిన్నడు, కిరాతుడు ఎవరనే సన్నివేశాలు మొదలుకొని వాయులింగం చుట్టూ తిరిగే ఎపిసోడ్.. తిన్నడు, అతని తండ్రి నేపథ్యంలో వచ్చే భావోద్వేగ సన్నివేశాలు, తన తండ్రిని చంపిన శత్రువుపై తిన్నడు చేసిన యుద్ధం... ఇలా ప్రతిదీ ఆసక్తికరమే. ఇదంతా ఒక ఎత్తయితే, ప్రభాస్ వచ్చాక సినిమా మరో ఎత్తు. తిన్నడు భక్తుడిగా మారిపోయే కీలకమైన ఆ సన్నివేశాలు సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తాయి. ప్రభాస్‌కీ విష్ణుకీ మధ్య సంభాషణలు చాలా బాగుంటాయి. ప్రభాస్ ప్రశాంతంగా కనిపిస్తూనే రుద్ర పాత్రతో కట్టిపడేస్తాడు. విష్ణు కూడా లీనమై నటించారు. ఇక పతాక సన్నివేశాలు కథలోని అసలు సిసలు భక్తి కోణాన్ని ఆవిష్కరిస్తాయి. బలమైన తారాగణం ఉన్న ఈ సినిమాలో ప్రతి పాత్ర కీలకం కావడంతో ప్రతి ఒక్కరూ ఆయా పాత్రలపై బలమైన ప్రభావం చూపించారు. తిన్నడుగా తనలోని వీరత్వాన్ని చూపించిన మంచు విష్ణు.. భక్తుడిగా మారాక మరింత ఎమోషన్ పంచారు. ఆయన పలికిన సంభాషణలు, ప్రదర్శించిన హావభావాలు మెప్పిస్తాయి. పతాక సన్నివేశాల్లో ఆయన నటన గొప్ప భావోద్వేగాల్ని పండించింది. ప్రభాస్ రాకతో ఈ సినిమా మరోస్థాయికి వెళుతుంది.కేవలం సంభాషణ లతోనే ఆయన విజిల్స్ కొట్టిస్తారు. రుద్ర పాత్ర ప్రభావం అలాంటిది. శివపార్వతుల్లా అక్షయ్ కుమార్, కాజల్ కనిపిస్తారు. మోహన్‌బాబు, మోహన్‌లాల్ అతిథి పాత్రల్లా కాసేపే మెరిసినా సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తారు. శరత్‌కుమార్ పాత్ర, నటన ఆకట్టుకుంటుంది. ప్రీతి ముకుందన్ నెమలి పాత్రలో ఆమె అందంతోనూ కట్టిపడేస్తుంది. పాటలతో అందరి దృష్టినీ ఆకర్షించింది. ముఖేష్‌రుషి, మధుబాల, దేవరాజ్ తదితరులు గూడేల పెద్దలుగా కనిపిస్తారు. బ్రహ్మానందం చిన్న పాత్రలోనే కనిపిస్తారు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. ఛాయాగ్రాహకుడు షెల్డన్ చౌ విజువల్స్ మెప్పిస్తాయి. సింహభాగం సినిమాని న్యూజిలాండ్‌లో సహజమైన లొకేషన్లలో తీశారు. స్టీఫెన్ దేవస్సీ స్వరపరిచిన పాటలు మెప్పిస్తాయి. పాటల్లోనూ సాహిత్యం బాగుంది. నిర్మాణం ఉన్నతంగా ఉంది. దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ భక్తి ప్రధానమైన ఈ కథని చెప్పడంలో స్పష్టత ప్రదర్శించాడు.


Printed, Published and Owned by **SUDHAKAR**, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## మంచిగా చదువుకుంటే మంచి బహుమతులు



**నేటి సాక్షి, మహబూబాబాద్ నర్సింహులపేట భూక్యా రవినాయక్ జూన్ 27 :** విద్యార్థులు మంచిగా చదువుకుంటే మంచి బహుమతులు అందజేస్తామని యూత్ నాయకుడు బండి రమేష్ అన్నారు. శుక్రవారం నర్సింహులపేట గ్రామానికి చెందిన ఎనగండ్ల కృష్ణారెడ్డి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని బీసీ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న 35 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని బహుకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇబ్బందులు ఉంటే తెలపాలని కోరగా పదవ తరగతి విద్యార్థులు మాకు మార్కర్ బోర్డు అవసరం ఉందని చెప్పగా వెంటనే వారం రోజుల్లో ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. మంచిగా చదువుకుని తల్లి తండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా రెడ్డి బాల్య మిత్రులు కొండబత్తిని రవికుమార్, బండి రమేష్, హాస్టల్ సిబ్బంది అనిల్, మహేష్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## బైకు దొంగల ముఠాను పట్టుకున్న పోలీసులు

### వివరాలు వెల్లడించిన సీఐ రవీందర్ రెడ్డి



**నేటి సాక్షి, జిన్నారం :** పార్కు చేసి ఉండే బైకులను చోరీ చేస్తున్న ఓ ముఠాను బొల్లారం పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం ఇందుకు సంబంధించిన వివరాలను సీఐ రవీందర్ రెడ్డి బొల్లారం పోలీస్ స్టేషన్ లో వెల్లడించారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కిష్టాయపల్లి చౌరస్తా వద్ద పోలీసులు శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఆటోలో ఉన్న కొంతమంది వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు ఆటోలో ఉన్న వ్యక్తులు వెంబడించి అదుపులోకి తీసుకొని విచారించారు. కౌడిపల్లి గ్రామానికి చెందిన షేక్ ఫక్రుద్దీన్, మీనం పల్లి జగన్, బౌరంపేట రాజేష్ లు గత 20 రోజుల నుంచి దుండిగల్, సూరారం, నర్సాపూర్ పీఎస్ పరిధిలోని ఆయా గ్రామాల్లో బైక్ లను చోరీ చేసినట్లు అంగీకరించారు. చోరీకి పాల్పడ్డ వ్యక్తుల నుంచి 9 బైకులతో పాటు వారికి సహకరించిన ఆటో డ్రైవర్ జగన్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో చేదించేందుకు కృషి చేసిన ఎస్ఐ కృష్ణారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణరెడ్డి, కానిస్టేబుల్ జైపాల్ లకు రివార్డులు అందించి అభినందించినట్లు సీఐ వివరించారు.

## అధికారులతో రివ్యూ నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో గల యం.యల్.ఏ క్యాంప్ ఆఫీస్ నందు కార్పొరేషన్ పరిధిలో గల వివిధ అంశాల పై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్న నగరపాలక సంస్థ కమీషనర్ శ్రీ ఆర్. ఞనేశ్వర్ డి.ఈ.ఈ శ్రీ వెంకన్న, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ శ్రీ నాగేందర్ రెడ్డి మరియు వర్క్ ఇనస్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు త్వరగా చేపట్టాలి

### అదనపు కలెక్టర్ బి. ఎస్.లత



**నేటి సాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలో పారిశుద్ధ్య మెరుగునకు తగు చర్యలు చేపట్టాలని జగిత్యాల అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులకు సూచించారు. రాయికల్ పట్టణంలో శుక్రవారం ఆమె పర్యటించారు. వర్షాకాలం నేపథ్యంలో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. వార్డుల్లో చెత్త సేకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు, వీరి వెంట తాసిల్దార్ నాగార్జున, కమిషనర్ మనోహర్ గౌడ్, మేనేజర్ వెంకటి తదితరులు పాల్గొన్నారు

# అవినీతి మయంగా మారిన ముఖ్యమంత్రి సొంత జిల్లా

- చుట్టాలు మంత్రులైతే అవినీతి పరులకు పోస్టింగులిస్తారా?
- అవినీతి అధికారులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ
- బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 27 :** ముఖ్యమంత్రి సొంత జిల్లా నారాయణ పేట లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతి అధికారులకు అండగా నిలుస్తున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ వైద్య అధికారి అవినీతి,అక్రమ ఆస్తులపై సీబీఐ కి పిర్యాదు చేస్తామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) గా ఉండి తీవ్రమైన అవినీతి,అక్రమాలకు పాల్పడి రెండు సార్లు సరెండర్ అయిన డా" సౌభాగ్య లక్ష్మికి మళ్ళీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంఓ గా పోస్టంగు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. సొంత చుట్టాలు మంత్రులైతే అవినీతి అధికారులకు పోస్టింగులు ఇస్తారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అధికార పార్టీ నాయకులు అవినీతి అధికారులకు అండగా నిలుస్తున్నారని, జిల్లాను పూర్తిగా అవినీతి అక్రమాలకు అడ్డగా మార్చారని ఆరోపించారు. రాజకీయ అండదండలతో జిల్లాను అవినీతి మాయం చేస్తే తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. తక్షణమే అవినీతి అధికారి సౌభాగ్య లక్ష్మిని జిల్లా ఆసుపత్రి ఆర్ఎంఓ బాధ్యతల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన

### ఆడపిల్లలు వేధింపులకు గురైతే ధైర్యంగా షీ టీమ్ పోలీసులకు సమాచారం

### ఇవ్వాలి జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్




**నేటి సాక్షి, నారాయణపేట జూన్ 27 :** నారాయణపేట మండలం బైరంకొండ గ్రామం, ప్రభుత్వ పాఠశాలలో షీ టీం పోలీసులు అమ్మాయిలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి మొదలగు విషయాల పై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు చెన్నయ్య, బాలరాజు లు మాట్లాడుతూ... మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం %అశీ% 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై దృష్టి సారించి బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రైతుకు సకాలంలో పేమెంట్ చెల్లించాలి

- విత్తనపత్తి రైతుల సమస్యలు పరిష్కారం కాకపోతే...
- త్వరలో పెద్ద ఎత్తున రాష్ట్ర రాజధానికి పాదయాత్ర
- ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్.



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల: జిల్లాలో సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులకు ఫెయిల్ అయిన వాటికి పూర్తి నష్టపరిహారం చెల్లించాల్సిందేనని అలాగే చట్ట ప్రకారం జీవోటి ఫలితాలలో కంపెనీలే పూర్తి బాధ్యత వహించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జోగులంబ గద్వాల జిల్లాలో సీడ్ పత్తిని సాగు చేస్తున్న రైతులపై అనేక రకాలుగా కంపెనీలు మరియు సీడ్ ఆర్గనైజర్లు పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని, ఫెయిల్ అయిన వాటికి నష్టపరిహారం చెల్లించి, చట్ట ప్రకారం జీవోటి ఫలితాల పూర్తి బాధ్యత కంపెనీలే భరించాలని డిమాండ్ చేశారు. విత్తనపత్తి గత సంవత్సరం పంటకు ఇప్పటిదాకా రైతులకు పేమెంట్ చెల్లించకుండా రైతులను నిండా ముంచుతున్నారని, దశాబ్దాలుగా విత్తనపత్తిని సాగు చేస్తున్న రైతులపై నానాటికీ మధ్య దళారుల దోపిడీ పెరుగుతోందని, ఈ దోపిడీని వలన రైతు అనేక రకాలుగా నష్టానికి గురై మోసపోతున్నారని తెలిపారు. రైతులకు,కూలీలకు ఉపాధి కల్పిస్తున్నామని భ్రమలో ఆర్గనైజర్లు అపోహలు సృష్టిస్తున్నారే తప్పా వాస్తవానికి ఆర్గనైజర్లు మాత్రం కోట్లకు పడగలెత్తారని, రైతులకు జీవోటి ఫలితాలలో ఫెయిల్ కాకున్నా అయినట్లు నిర్ధారించి, రైతులకు అప్పులను చూపుతూ దౌర్జన్యంగా వారి భూములను ఆక్రమించుకుంటున్నారని అన్నారు. ఫెయిల్ అయిన జాబితాలో వ్యవసాయ శాఖ కు కేవలం ఒక వారంలోపే కంపెనీలు మరియు ఆర్గనైజర్లు కుమ్మక్కై మరి కొంతమంది రైతుల పేర్లను చేర్చడం ఏమిటని ఆరోపించారు. గత సంవత్సరాల నుండి ఇప్పటివరకు పంట ఇచ్చి ఆరు నెలలు కావస్తున్నా, ఇప్పటిదాకా పేమెంట్ చేయకుండా నీరుగారుస్తున్నారని తెలిపారు. కొత్త విత్తన చట్టంలో రైతుకు భద్రత కల్పించాలని, పెట్టుబడి సాయంగా లక్ష రూపాయలు వడ్డీ లేని డబ్బులను రైతుకు అందజేయాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా నుండి విత్తనపత్తి కంపెనీలు వేరే ప్రాంతానికి తరలిపోతాయని రైతులకు ఆర్గనైజర్ అపోహలు సృష్టిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఈ విషయంపై రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రాంతంలో మాత్రమే విత్తన పత్తి నాణ్యతతో వస్తుందని అన్నారు. విత్తన పత్తి రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఆయా కంపెనీలు మరియు ఆర్గనైజర్లు రైతులకు న్యాయం చేయకపోతే త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా రైతులందరితో కలిసి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గద్వాల నుండి హైదరాబాద్ కు పాదయాత్ర చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, జమ్మన్న,గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, గట్టు మల్దకల్ మండల అధ్యక్షులు బలరాం నాయుడు,విష్ణు,నాయకులు మునెప్ప, దయాకర్,గోపాల్,అమరేష్,దొడ్డన్న, సురేష్, గోపాల్, ఆశన్న, భంగి పరుష,కృష్ణ, సామియేల్, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** మండలంలోని కమ్మ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సునీత మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ,విద్యార్థుల ప్రగతికి గణనీయంగా కృషి చేసిన వారి సేవలను కొనియాడారు. అలాగే బదిలీపై వెళ్లిన నూతన పాఠశాలల్లో ఇదే ఉత్సాహాన్ని కనబరుస్తూ కీర్తి ప్రతిష్టలను పొందాలన్నారు. హెచ్ఎం ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృందం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు స్వయంప్రభ, శ్రీనివాసులు, బాలి ప్రసాద్,,జ్యోతి, విజయలక్ష్మి సుబ్రమణ్యం లను పూల మాలికలతో దుశ్శాం లువాలతో ఘనంగా సన్మానించి గిఫ్ట్ బాక్స్ లను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్.టి. ఏ జిల్లా అధ్యకులు దొడ్డ ఉమామహేశ్వర్, ఐ.వెంకటరామయ్య,రాజశేఖర్ రెడ్డి, దిలీప్ కుమాం¯,బ్రహ్మం, శ్రీరాములు, విశ్వనాథం, శాంతి, భార్గవి, మునిరాజ, లీలారాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
28 జూన్ 2025


# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. చందుర్తి మండల కేంద్రంలోనీ రైతు వేదికలో అర్హులైన 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారాక్,16 లక్షల 42 వేల విలువ గల 42 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కాలనీవాసులకు సురక్షత త్రాగునీరు



## మినరల్ వాటర్ ప్లాంట్‌కు భూమిపూజ

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలోని ఎన్టీఆర్ కాలనీలో త్రాగునీటి సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుంది. కాలనీవాసులకు నాణ్యమైన మినరల్స్‌తో కూడిన సురక్షిత త్రాగునీరు అందించేందుకు గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘ నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయించగా, శుక్రవారం మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, "ఎన్టీఆర్ కాలనీలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఈ ప్లాంట్ ఏర్పాటుచేయడం అత్యవసరం. ప్రజల ఆరోగ్యమే నా ప్రథమ ప్రాధాన్యత. ఈ ప్రాజెక్ట్ ద్వారా వందలాది కుటుంబాలకు నాణ్యమైన నీరు అందనుంది," అని అన్నారు. ఇది పేరూరు పంచాయతీలో చేపడుతున్న ప్రజోపయోగ కార్యక్రమాల్లో ఒక ముఖ్యమైన అడుగుగా పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి మాట్లాడుతూ, ఎంపీపీ చంద్రమోహన్ రెడ్డి గ్రామాభివృద్ధి పట్ల చూపుతున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, పంచాయతీ కార్యదర్శి జ్యోతిశ్వర్ ప్రసాద్, టీడీపీ నాయకులు పేరూరు శ్రీనివాసులు, మహేష్, ముకుంద రెడ్డి, గంగాధర్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాంబశివరెడ్డి సేవలు మరువలేనివి

తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క

- పేద గిరిజన రైతులకు ఉచితంగా వరి విత్తనాలు ఇవ్వడం సంతోషకరం
- వివేక రైతు సంఘం బలోపేతానికి కృషి చేస్తా



**నేటిసాక్షి/మంగపేట:** కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి సేవలు మరువలేనివని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు శుక్రవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో వివేకా ఎఫ్పిఓ వికాస్ అగ్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వరి విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విత్తన కిట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎంత చేసినా స్వచ్ఛంద సంస్థలు రైతు ఉత్పత్తిదారుల సహకారం సమాజానికి అవసరమని సీతక్క అన్నారు మేలైన విత్తనాలు వాడి రైతులు అధిక దిగుబడి సాదించాలని ఆకాంక్షించారు గత దశాబ్ద కాలంగా వ్యవసాయ రంగంలో విశేష సేవలు చేస్తున్న నాసిరెడ్డి సాంబశివరెడ్డి పచ్చిపులుసు నరేష్ సేవలను మంత్రి కొనియాడారు నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గ్రామంలో వైకుంఠధామం నిర్మాణానికి ఇరువై లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించగా మంత్రి సీతక్క శాలువాతో సన్మానించి అభినందించారు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పెద్ద విత్తన పంపిని కార్యక్రమం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని సాంబశివరెడ్డిని కోరారు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడూ ముందుంటుందన్నారు రైతులు మేలైన విత్తనాలు వాడి మంచి దిగుబడులు సాధించాలని తెలిపారు ఈ సందర్భంగా జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ వాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఐదు వందల మంది గిరిజన రైతులకు వెయ్యి ఎకరాలకు విత్తన కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు అనంతరం మంత్రి సీతక్క ఎంపీ బలరాం నాయక్ జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మంగపేట మండలం లోని తిమ్మాపురం తక్కెళ్ళగూడెం కేశవా పూర్ గ్రామాలకు చెందిన గిరిజన రైతులకు విత్తన కిట్లు పంపిణీ చేశారు అకినేపల్లి మల్లారం ప్రాథమికోన్నత పాఠశాలలో జాన్డీర్ ట్రాక్టర్ సహకారంతో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించిన కృష్ణారెడ్డిని మంత్రి అభినందించారు కాగా సీతక్క మంత్రి హోదాలో బలరాం నాయక్ ఎంపీ హోదాలో తొలిసారిగా అక్కినేపెల్లి మల్లారం గ్రామానికి రావడంతో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు కార్యకర్తలు గజమాల పూల మాలలు వేసి పూల వర్షం కురిపించి డప్పు మేళతాలాలు ఆదివాసి దింసా కళాకారుల నృత్యంతో టపాసులు పేల్చి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ప్రజలు భారీ ఎత్తున ఉత్సాహంతో పాల్గొన్నారు మహిళలు భారీగా హాజరయ్యారు

## వరాలు ప్రకటించిన మంత్రి సీతక్క..

కార్యక్రమం విజయవంతం కావడంతో ఖుషి అయిన సీతక్క జిల్లాకి చిట్ట చివరన ఉన్న అకినేపల్లి మల్లారం గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పశువుల ఆసుపత్రి యాభై పక్క ఇందిరమ్మ ఇండ్లు గ్రామంలో సిమెంటు రోడ్లు పాఠశాల అభివృద్ధి నిర్మానాలకి నిధులు మంజూరు చేస్తానని ప్రజల హర్షద్వానాల మధ్య హామీ ఇచ్చారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి సీతక్క. అకినేపల్లి మల్లారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ లో నిర్మించిన మూడు నూతన సిసి రోడ్లను ప్రారంభించారు ప్రాథమికోన్నత పాఠశాలలో జన్డియర్ ట్రాక్టర్ కంపెనీ వారు మంజూరు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించారు అకినేపల్లి మల్లారం నుండి ఎస్టీ కాలనీ రోడ్డులో రూ రెండు కోట్ల పది లక్షల వ్యయంతో నిర్మించిన వంతెనను ప్రారంభించారు అనంతరం అకినేపల్లి మల్లారం నుండి ఎస్టీ కాలనీ వరకు గల మొత్తం రహదారిలో రెండు కిలోమీటర్లు రూ రెండు కోట్ల ముప్పై లక్షలతో మంజూరైన నూతన సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్ డి ఈ నరేష్ ఏ ఈ నితీష్ మంగపేట ఎంపీడీవో బద్రునాయక్ వ్యవసాయ అధికారి చేరాలు ఏ ఈ ఓ భావన పంచాయతీ కార్యదర్శి ఆమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరామిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి వెంగళ బుచ్చిరెడ్డి పచ్చ శేషగిరిరావు గంట రామారావు అయ్యోరి యానయ్య బాలకృష్ణ మోయునుద్దీన్ చెట్టిపల్లి రాజు రవి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు మంత్రి పర్యటన లో ఏటూరు నాగారం సీఐ శ్రీనివాసులు మంగపేట ఎస్సై సూరి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు కొండాపూర్ గురుకుల విద్యార్థి ఎంపిక



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 27:** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కొండాపూర్ తెలంగాణ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి కె. చరణ్ నాయక్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడని గురుకుల ప్రిన్సిపల్ ఎం.రాజారామ్ కోచ్ డా. రామ్మోహన్ గౌడ్ పీఈటి ఆంజనేయులు, పీడీ తేజ గురువారం తెలిపారు. ఈనెల 28వ తేదీ నుండి జూలై 1 వరకు తెలంగాణ రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ సౌజన్యంతో నిజామాబాద్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగారం క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈనెల 20 నుండి 26 వ తేదీ వరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో జిల్లా క్రీడా మైదానంలో జరిగిన శిక్షణ శిబిరంలో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యార్థులకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లోనూ, ఆటల్లోనూ రాణించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజారాం అభిలాషించారు. ఈ సందర్భంగా విద్యార్థి చరన్ ను అభినందించారు. విద్యార్థి ఎంపిక పట్ల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సాంబయ్య నాయక్ హర్షం వ్యక్తం చేశారు.

# ప్రతి పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లు

మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి.



**నేటి సాక్షి, నల్లబెల్లి,జూన్ 27:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా శుక్రవారం ఎలుగొండ కవిత. సురేష్.ల కొత్త ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి. గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్. అనంతరం వారు మాట్లాడుతూ. అర్హులైన ప్రతి పేద వాడి సొంత ఇంటి కల నిజం చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లక్ష్యమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి,జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్ గౌడ్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎరుకుల నరేష్.కొండి అశోక్,మాసం పెల్లి అఖిల్, పెంతల నాగరాజు, కన్నీబోయిన సురేష్, కొండి రాణి కోయాలా వీరన్న, గాజుగాని రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్‌ను నిర్మూలించడం మన సామాజిక బాధ్యత

తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం:** మన దేశానికి నిజమైన సంపద ఏమిటంటే యువశక్తి. నేడు ఈ యువశక్తి పక్కదారి పట్టిపోతుండటంతో దేశ భవితవ్యమే ప్రశ్నార్థకం అయింది. నేటి యువత మత్తు పదార్థాల బానిసలుగా మారిపోతుండటం ఒక ఘోర విషాదం. డాన్స్ ఫ్లోర్లలో ప్రారంభమయ్యే ఈ మత్తు ప్రయాణం చివరకు జీవితాన్ని గల్లంతు చేస్తోంది. స్నేహితుల ఒత్తిడి, ఆనందం పేరుతో చిన్న చిన్న పదార్థాలను వాడటం ప్రారంభమవుతుంది. కానీ కొద్దికొద్దిగా అది అనుసంధానంగా మారుతుంది. తొలుత "టైమ్ పాస్", తర్వాత "డేలీ నీడ్", ఆ తరువాత "లైఫ్ డిపెండెంట్" స్థాయికి చేరుతుంది. ఆ దశలో వారికి కుటుంబం, చదువు, ఉద్యోగం, భవిష్యత్తు అన్నీ తిరస్కరించిన విషయాలవుతాయి. మత్తులో మునిగిన యువకుడు ఒక్కతనికే కాకుండా కుటుంబాన్ని కూడా చీకట్లో నెట్టేస్తాడు. తల్లిదండ్రుల కన్నీళ్లు, సమాజపు నిర్లక్ష్యం, జీవితంలో కలలన్నీ చిత్తవుతాయి. ఒకసారి ఈ దారి ఎక్కినవారిలో చాలా మంది తిరిగి బయటికివచ్చే అవకాశం ఉండదు.

**మత్తును నిర్మూలించాలి... ఇది ప్రభుత్వ బాధ్యత కాదు, మనందరిది.!**

అధికారులు, పోలీసు శాఖ, విద్యాసంస్థలు మాత్రమే కాకుండా ప్రతి ఇంట్లో, ప్రతి తల్లిదండ్రులో, ప్రతి గురువులో ఈ మత్తు వ్యతిరేక పోరాటం మొదలవాలి. పాఠశాల స్థాయిలో నుంచే డ్రగ్స్ పై అవగాహన కల్పించాలి. పిల్లల ఆచరణ, మాటలు, మిత్రుల పరిధిపై తల్లిదండ్రులు గమనించాలి. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి. స్నేహితుల మద్దతుగా, ప్రోత్సాహంగా మత్తు నుంచి బయటపడే వారికి సహాయం చేయాలి.

**నువ్వు ఒక్కడిని కాపాడితే... ఒక కుటుంబాన్ని కాపాడినట్టే.**

యువత మత్తులో పడకుండా కాపాడే బాధ్యత మనందరిది. ఒక్క విద్యార్థిని మత్తులోంచి బయటపడేలా చేయగలిగితే, అది చీకట్లో దీపమై నిలుస్తుంది. మానసికంగా అణగారిపోయిన యువతకు ప్రేరణను ఇవ్వాలి. ఆటలు, సంగీతం, సేవా కార్యక్రమాలు, సాహిత్య ప్రవృత్తుల వైపు మళ్లించాలి. మన సమాజం కోసం, మన భవిష్యత్ తరం కోసం, మన దేశ రక్షణ కోసం డ్రగ్స్‌ను నిర్మూలించాలి. డ్రగ్స్ బారి నుండి యువతను రక్షించాలి. ఇది ఒక్క రోజు పోరాటం కాదు...నిత్య సంకల్పం కావాలి.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



# పి ఆర్ టి యు. టీఎస్ నల్లబెల్లి మండల కమిటీ ఏకగ్రీవం

- అధ్యక్షునిగా ఉడుత రాజేందర్.
- ప్రధాన కార్యదర్శిగా బానోతు కృష్ణ

**నేటి సాక్షి, నల్లబెల్లి, జూన్ 27:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పి ఆర్ టి యు.టి ఎస్ అధ్యక్షులుగా పనిచేస్తున్న నకిరెడ్డి మహేందర్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ఖాళీ అయిన నల్లబెల్లి మండల అధ్యక్షుడి స్థానానికి జరిగిన ఎన్నిక సమావేశానికి వరంగల్ జిల్లా పిఆర్టీయు. టీఎస్ అధ్యక్షులు ఈదునూరు రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎన్నిక నిర్వహించగా మండల ప్రస్తుత ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ఉడుత రాజేందర్ నీ అధ్యక్షునిగా, ప్రస్తుత మండల అసోసియేట్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న బానోతు కృష్ణ ను మండల ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు ఖానాపూర్ మండల అధ్యక్షులు పెండెం భాస్కర్, చెన్నరావుపేట మండల అధ్యక్షులు పి. సురేందర్ గౌడ్ ప్రకటించారు. ఉడుత రాజేందర్ ప్రస్తుతం ప్రాథమిక పాఠశాల కొండైలుపల్లి లో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేస్తున్నాడు. గతంలో పిఆర్టియు టీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. బానోతు కృష్ణ ప్రస్తుతం యుపిఎస్ కొండాపూర్ పాఠశాలలో హిందీ పండిట్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. గతంలో పి ఆర్ టి యు టీఎస్ సంఘంలో మండల కార్యదర్శిగా, మండల అసోసియేట్ అధ్యక్షుడిగా పనిచేశాడు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కిరెడ్డి మహేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి , పూర్వ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ అబ్దుల్ గఫార్ , కాజీపేట మండల అధ్యక్షులు దేవి రెడ్డి మాలకొండ రెడ్డి ,నర్సంపేట డివిజన్లోని వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నల్లబెల్లి మండలం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, ఎమ్మార్సీ సిబ్బంది, ప్రాథమిక కార్యకర్తలు పాల్గొన్నారు,



# రీకాలింగ్ మ్యానిఫెస్టోతో ఇంటింటి చైతన్యం

## చంద్రబాబు మోసాలకుగట్టి జవాబు



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** ఇంటింటికీ వైఎస్ఆర్ సిపి పనిచెప్పే వేళ..రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో ప్రతిధ్వనించాలి. మ్యానిఫెస్టో లోని హామీలు..సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం. ప్రభుత్వ వైఫల్యాలను తెలియచెప్పేందుకే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పేరిట విన్నూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్.జూన్ 25 నుంచి 5 వారాల పాటు కొనసాగనున్న రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో.. ఇంటింటికెళ్లి చంద్రబాబు మోసాలను.. హామీలను అమలు చేయనందున జరిగిన నష్టాన్ని.. జగన్ హయాంలో ఏ విధంగా పథకాలు అందాయో పార్టీ శ్రేణులు వివరించాలి.

**ప్రజల్లో చైతన్యం నింపి.. టిడిపి మోసాలపై స్పష్టత నివ్వాలి**

వైఎస్ఆర్ సిపి చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేసి అన్నమయ్య జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుదాం రాయచోటి వేదికగా జిల్లా స్థాయి సమీక్షా సమావేశం.. రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పై ఘనంగా జరిగిన అన్నమయ్య జిల్లా స్థాయి సమీక్ష సమావేశం వైఎస్ఆర్ సిపి జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు, అనుబంధాల విభాగాల నాయకులకు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ సిపి రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు మేడా రఘునాద రెడ్డి, వైఎస్ఆర్ సిపి నియోజక వర్గ ఇంచార్జిలు చింతల రామచంద్రారెడ్డి (పీలేరు), ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి (తంబల్లపల్లె), నిస్సార్ అహమ్మద్ (మదనపల్లె), జెడ్ పి మాజీ చైర్మన్, ఇటీవల టి డి పి ని వీడి వైసిపిలో చేరిన సుగవాసి బాలసుబ్రమణ్యం తదితర నేతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో" పేరిట ఒక వినూత్న ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారని వైఎస్ఆర్ సిపి నేతలు పేర్కొన్నారు.శుక్రవారం నాడు జిల్లా కేంద్రమైన రాయచోటి లోని వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పై అన్నమయ్య జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ సిపి రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి అధ్యక్షతన, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాద రెడ్డి, వైఎస్ఆర్ సిపి నియోజక వర్గ ఇంచార్జిలు చింతల రామ చంద్రారెడ్డి (పీలేరు), ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి తంబల్లపల్లె, నిస్సార్ అహమ్మద్ మదనపల్లె), జెడ్ పి మాజీ చైర్మన్, ఇటీవల టి డి పి ని వీడి వైసిపిలో చేరిన సుగవాసి బాల సుబ్రమణ్యం తదితర నేతలు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా కార్యవర్గ సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమాన్ని పూర్తి ఉత్సాహంతో ,క్రమశిక్షణతో నిర్వహించి అన్నమయ్య జిల్లాను రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలపాలన్నారు. ప్రజల్లో చైతన్యం నింపి, టి డి పి మోసాలపై స్పష్టత నిస్తూ,జగన్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలను వివరించాలని నేతలు సూచించారు. ఈ కార్యక్రమం జూన్ 25 నుంచి 5 వారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందన్నారు.టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకు ఈ కార్యక్రమంలో %లు=% కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈ %లు=% కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని నేతలు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా సూపర్ సిక్స్ హామీలో భాగంగా.. మహిళలకు నెలకు రూ.1,500, నిరుద్యోగ యువతకు రూ.3,000–6,000 భృతి, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రూ.20,000 సాయం, గృహిణులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి వాగ్దానాలు అమలు కాలేదని, ఈ వైఫల్యం వల్ల ప్రతి కుటుంబం సగటున రూ.1–2 లక్షల నష్టపోయిన విషయాలను ప్రజలకు తెలియచెప్పాలన్నారు. ఈ ప్రచారంలో వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి, ప్రజలకు జరిగిన నష్టాన్ని వివరించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నేతలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు

# ఘనంగా సిపిఐ మహేశ్వరం, కందుకూరు 12వ మండల మహాసభ




## రంగారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లో కేంద్రంలో ఎస్విజే కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు , మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, సిపిఐ సీనియర్ నాయకులు పల్నాటి యాదయ్య, బాలాపూర్ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ముఖ్య అతిథులకు హాజరయ్యారు. మహేశ్వరం మండలం నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. మండల కార్యదర్శి పి. దేవేందర్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి డి.బ్రహ్మచారి 21 మంది కౌన్సిల్ సభ్యులు 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక కావడం జరిగింది. కందుకూరు మండలం నూతన కమిటీ కే.రాజు కందుకూరు మండల కార్యదర్శి 9 మంది కౌన్సిల్ సభ్యులు,5 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక చేయడం జరిగింది.కొత్తగా ఎన్నికైన మహేశ్వరం కందుకూరు కార్యదర్శిలకు మహేశ్వరం నియోజకవర్గ కమిటీ కార్యదర్శి బి దత్తు నాయక్ విప్లవ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# భద్రత నియమాలు పాటించండి-ప్రమాదాలు నివారించండి

## రంగారెడ్డి చీఫ్ ఇంజనీర్ పాండ్య

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో విద్యుత్ వారాత్సో వాలు భాగంగా తుక్కుగూడ లోని లక్ష్మి గార్డెన్ లో మామిడిపల్లి సబ్ డివిజన్ మీటింగ్ కి రంగారెడ్డి జోన్ సిఈ పాండ్య , రాజేంద్రనగర్ ఎస్ఈ శ్రీరామ్ మోహన్, కందుకూరు డిఈ గోపాల కృష్ణ , లైన్స్ డిఈ , కన్స్ట్రక్షన్ డి ఈ, ఏడిఈ మామిడి పల్లి శంకర్ , మహేశ్వరం ఏ ఈ, కందుకూరు ఏ ఈ, పహాడిషరీఫ్ ఏ ఈ, బాలాపూర్ ఏ ఈ మామిడిపల్లి సిబ్బంది పాల్గొన్నారు



# ఘనంగా జరిగిన దేవన్న పేట యేసు తిరు హృదయ దేవాలయ మహోత్సవం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని దేవన్న పేట లో యేసు తిరు హృదయ దేవాలయ పండుగ ఘనంగా జరిగింది. వడ్డేపల్లి విచారణ కు చెందిన ఈ ఆలయ విచారణ గురువు ఫాదర్ గంగారపు నవీన్ అధ్యక్షత వహించారు. ఈ పండుగ కార్యక్రమానికి వరంగల్ పీఠ పాలనాధికారి దుగ్గంపూడి విజయపల్ రెడ్డి హాజరయ్యారు. ఈ పాలనాధికారికి మహిళలు హారతులు ఇచ్చి కోలాటం తో బ్యాండ్ భాజాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాలనాధికరి ప్రత్యేక ప్రార్థనలు చేసి పూజ సమర్పించారు. అప్పటి విచారణ గురువు ఈ గ్రామ ఆలయానికి యేసు తిరు హృదయ అను మంచి పేరు పెట్టారన్నారు. దేవుడు ప్రేమ స్వరూపుడని మనలను నిత్యము ప్రేమించే దేవుడని ఖండించే వాడు కాదని దేవుని వాక్యం ప్రకారం మనం జీవించాలని బోధించారు. ఈ పండుగ పూజ లో దేవన్న పేట సంఘ ఉపదేశి, మరియు సంఘా పెద్దలు, ఇతర గ్రామాల సంఘ పెద్దలు గురువులు, కన్యాస్త్రీలు, విశ్వాసులు, యువతీ యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అందరూ సమిష్టి భోజనం చేశారు.

# రహదారుల భద్రతపై అధికారులు తనిఖీలు నిర్వహించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** రహదారుల భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్ అండ్ బి, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రతపై రోడ్లు, భవనాలు, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సంబంధిత శాఖలు రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల్లో రద్దీ ప్రాంతాలు, ప్రమాదకర ప్రాంతాలు, క్రిటికల్ జంక్షన్స్ లను గుర్తించి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కటాక్షపూర్ వద్ద నిర్మాణంలో జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు రేడియం తో కూడిన సైన్ బోర్డులు, బ్లీంకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ఆ జాబితాను అందజేయాలన్నారు. ప్రమాదాల నివారణకు మూతలు లేని, నిర్మాణ పనులు జరుగుతున్న చోట్ల, మ్యాన్ హోల్స్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పలువురు అధికారులు సూచించిన అంశాలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవేస్ ఈఈ మనోహర్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్) :** మండల కేంద్రంలోని షెడ్యూల్ కులాల వసతి గృహాన్ని ఎండపల్లి తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ శుక్రవారం అకస్మిక తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లోని అన్ని వసతి గృహాల్లో జాబితా, పట్టికల ప్రకారం నాణ్యమైన భోజనంతో పాటు విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తన్న నేపథ్యంలో ఎండపల్లి మండలానికి నలుగురు మండల స్థాయి ప్రభుత్వ అధికారులకు తనిఖీ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో భాగంగా ఎండపల్లి తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ షెడ్యూల్ కులాల వసతి గృహం పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం పోషకాలతో ఉ ండడం పట్ల తహశీల్దార్ సంతృప్తి చెందారు. తనిఖీ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ పరిశీలకుడు అన్వేష్, ఎండపల్లి షెడ్యూలు కులాల వసతి గృహం సంక్షేమాధికారి మహ్మద్ అఫ్సర్ ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అక్రమాలు అబద్ధం

## గన్నేరువరం మండల కాంగ్రెస్ నేతల స్పష్టీకరణ



**నేటిసాక్షి,గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్) :** ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎలాంటి అవకతవకలు జరగలేదని గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జువ్వాడి మన్మోహన్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం గన్నేరవరం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ వాళ్లకే ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఖండించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే నిరుపేదలను మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు వివరించారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని వారు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరుస్తూ ముందుకు సాగుతుంటే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు బద్నాం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో బీఆర్ఎస్ ఉన్నప్పుడు మానకొండూర్ నియోజకవర్గంలోని కేవలం నాలుగు మండలాలకు 76 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మాత్రమే రసమయి బాలకిషన్ మంజూరు చేయించగా, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ 17. నెలల కాలంలోనే గన్నేరువరం మండలానికి 307 ఇళ్లు మంజూరు చేయించారని అన్నారు. అప్పుడు పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడం చేతకాని రసమయి బాలకిషన్ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు ఇస్తుంటే అడ్డుపడుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేని రసమయి బాలకిషన్ తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శించారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించడంలో విఫలమైన రసమయి బాలకిషన్ ఇప్పుడు కనీసం ప్రతిపక్ష పాత్రను పోషించడంలోనూ అసమర్థతను చాటుకుంటున్నారని ఎద్దేవా చేశారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊర్కోబోమని వారు హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పథకాలను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే కట్టబెట్టిన విషయం మర్చిపోయి ఆ పార్టీ నేతలు నీతులు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని వారు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ఛీత్కారానికి గురికాక తప్పదని ఉపేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మన్మోహన్ రావు అల్వాల కోటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్,మాతంగి అనిల్, దుడ్డు మల్లేశం, రాపోల్ నవీన్, మల్లికార్జున్, బద్దం సంపత్ రెడ్డి, డాక్టర్ నర్సయ్య, వెదిరే విజేందర్, సంగు వేణు, గుంటుక లింగయ్య, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంపై నల్ల జెండాలతో నిరసన

- రెడ్‌బుక్ రాజ్యాంగం వద్దు అంటూ నినాదాలు
- ప్రజాస్వామ్యంను కాపాడాలని వేడుకోలు
- భారీగా తరలి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రామచంద్రాపురం చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అక్రమ అరె-స్టును నిరసిస్తూ.. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు రోడ్డెక్కారు.. చెవిరెడ్డి కుటుంబంపై రాజకీయ కక్షలు తగదు అంటూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నల్ల జెండాలు చేతబట్టుకుని నిరసన తెలిపారు.. అంబ్కేర్ రాజ్యాంగం ముద్దు.. రెడ్ బుక్ రాజ్యాంగం వద్దు అని పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు.. అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రజాస్వామ్య పరిరక్షకులు అందరూ ఏకమై ఏపీలో కనమరుగవుతున్న అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణకు పోరాటం చేయాలని వేడుకున్నారు. రామచంద్రాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు మండల పార్టీ అధ్యక్షుడు యెద్దుల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. పచ్చికాపల్లం, తిరుపతి మార్గంలోని రామచంద్రాపురం కూడలిలో కొంత సేపు నిరసన వ్యక్తం చేసిన వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వం చేస్తున్న కక్షసాధింపు చర్యలను ఎండగట్టారు. చంద్రబాబు పరిపాల న దృత రాష్ట్టుని పాలనా వుందంటూ ఎద్దేవా చేశారు. బాబు పాలన లో ప్రశ్నించే గొంతుకల ను నులి మేస్తున్నారని, ప్రజాస్వామ్యం కనుమరుగవుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో నిర్లక్ష్యం చూపుతూ ప్రతిపక్ష పార్టీ నేతలపై కక్షలు సాధిస్తు న్నారన్నారు. రాజకీయ కక్షల తో రక్తపాతం సృష్టిస్తూ పోలీసుల చేత అక్రమ కేసులు పెట్టించి వేదింపులకు గురిచేస్తున్నారన్నారు. అలాంటి చర్యలు భవిష్యత్తు తరాలకు మంచిది కాదని హెచ్చరించారు.

**చెవిరెడ్డి కుటుంబం వెంటే మేమంతా..**

కష్టమంటే అరక్షణం ఆలస్యం చేయకుండా పరుగెత్తుకుని వచ్చే చెవిరెడ్డికి కష్టం వచ్చింది.. ఆయన కుటుంబాన్ని టార్గెట్ చేసుకున్న కూటమి ప్రభుత్వంపై పోరాటానికి మేము అంతా సిద్ధంగానే వున్నాం. చెవిరెడ్డి కుటుంబానికి అండగా నిలబడటమే కాదు కూటమి ప్రభుత్వ కుట్రలను భగ్నం చేయడానికి చేయి, చేయి కలిపి ముందుకు వస్తున్నామని పార్టీ నేతలు, కార్యకర్తలు స్పష్టం చేశారు. భగవంతుని సేవలో నిత్యం తరించే చెవిరెడ్డిపై అక్రమ కేసులు పెట్టిన పోలీసులకు తగిన రీతిలో ఆ దేవుడు శిక్ష విధిస్తారని, ప్రజాస్వామ్య బద్ధంగా తాము పోరాటాలు చేస్తుంటామన్నారు. చెవిరెడ్డి బయటకు వచ్చేంత వరకు తమ పోరాటాలు ఆపేది లేదని స్పష్టం చేశారు. చెవిరెడ్డి కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం పెడుతున్న బాధలను, అక్రమ అరెస్టులను చంద్రగిరి ప్రజలు గమనిస్తున్నారని, వారికి సమయం వచ్చినపుడు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్, చంద్రగిరి,పాకాల,చిన్నగొట్టిగల్లు ,మండలాల పార్టీ అధ్యక్షులు కొత్త పాటి మునీశ్వర రెడ్డి,కొటాల చంద్రశేఖర్ రెడ్డి,నంగా నరేష్ రెడ్డి, తిరుపతి రూరల్ ఎంపిపి మూలం చంద్రమోహన్ రెడ్డి, రామచంద్రాపురం ఎంపిపి ఎవి బ్రహ్మానందం రెడ్డి, పాకాల ఎంపిపి పూతలపట్టు లోక, మాజీ ఎంపిపి చిల్లమంద ముని కృష్ణయ్య , మల్లం చంద్రమౌళి రెడ్డి,దామినేటి కేశవులు, ముసుకు కోటీశ్వరరావు, గణపతి రెడ్డి, నెల్లేపల్లి వెంకటేష్,మల్లె మొగ్గలు ఉమాపతి, యశోదమ్మ, మచ్చా రత్నమ్మ,మొక్కల భారతి,పీలం భారతి, జ్యోతి,మునేంద్రబాబు, కుప్పి రెడ్డి భాస్కర్ రెడ్డి, బోడి రెడ్డి నిరంజన్ రెడ్డి, సాంబయ్య యాదవ్,పాటూరు మధు,ముచ్చేలి భాస్కర్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, శంకర్ యాదవ్, సుధా యాదవ్,మండలాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా చేయాలి



- కులాలుగా చైతన్యం కావాలి - సమూహంగా ఏకం కావాలి.
- ఎమ్మార్పీఎస్ ఉద్యమం అట్టడుగు వర్గాలకు కేంద్రబిందువు
- ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ.

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని పెండ్యాల గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, మాజీ అధ్యక్షుడు జంగన్న మాదిగ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న" బక్కని రవి మాదిగ" ఎమ్మార్పీఎస్ పెండ్యాల గ్రామ కమిటీ. గ్రామ అధ్యక్షులు: యాచారం గణేష్ మాదిగ ఉపాధ్యక్షులు:- రవీందర్ మాదిగ ప్రధాన కార్యదర్శి: జి.సురేష్ మాదిగ అధికార ప్రతినిధి: వై. రవీందర్ మాదిగ కార్యదర్శి:- శ్రీనివాస్ మాదిగ ప్రచార కార్యదర్శి: జంగయ్య మాదిగ ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీ అధ్యక్షులు :- విశ్వ తేజ మాదిగ ఉపాధ్యక్షులు:- వై.శివకుమార్ మాదిగ ఎంఎస్ పి కమిటీ అధ్యక్షులు:- వై . నరసింహా మాదిగ ఉపాధ్యక్షులు: నర్సింగ్ రావు మాదిగ అధికార ప్రతినిధి: నర్సింహ కార్యదర్శి: వై. ముత్యం ఎం ఈ ఎఫ్ గ్రామ కమిటీ అధ్యక్షులు: టి.దర్శన్ మాదిగ ఉప అధ్యక్షులు: టి. సురేష్ మాదిగ అధికార ప్రతినిధి:టి. రమేష్ మాదిగ మరియు అనుబంధ విభాగాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొత్తగూడెం సామయ్య మాదిగ, తొంట రవి మాదిగ, కొత్తగూడెం జగన్ మాదిగ, యాచారం దశరథ మాదిగ, తొంట సురేష్ మాదిగ, యాచారం జంగయ్య మాదిగ, నందిగామ శ్రీనివాస్ మాదిగ, యాచారం భాస్కర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

## చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పథకం కింద విద్యార్థులకు చెల్లించాల్సిన 3 కోట్ల 34 లక్షల 80,000 వేయిల ఫీజు బకాయిలను వేంటనే చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు హనుమకొండ జిల్లా డిఅర్వో వై వి గణేష్ కి డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ఆద్వర్యంలో వినతిపత్రం అందజేసి, బెస్ట్ ఆవలెబుల్ పెండింగ్ నిధులపై, విద్యార్థుల సమస్యలపై విన్నవించారు. ఈ సందర్బంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ జిల్లాలో 9 ప్రవెట్ పాఠశాలలో బెస్ట్ అవలెబుల్ పథకం కింద డే స్కాలర్, రెసిడెన్షియల్ లో 600 మంది పైగా విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి 2022-23 సంవత్సరంలో 8,58,000 రూపాయలు, 2023-24 సంవత్సరంలో 1,31,18,000 రూపాయలు, 2024-25 సంవత్సరంలో 1,95,04,000 రూపాయలు గత మూడు సంవత్సరాలు పెండింగ్‌లో ఉన్న ఫిజు బకాయిలు మొత్తం 3,34,80,000 వేయిల రూపాయలు చెల్లించక పొవడంతో విద్యార్థులు నరకయాతన పడుతున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు కావస్తున్న నేటికి పిల్లలను పాఠశాలలో చేర్చుకొక పొవడంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందన్నారు. ఫీజులు చెల్లించాలని పాఠశాలల యాజమాన్యాలు తల్లి దండ్రులను విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారన్నారు. విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో పాఠ్య, నొట్ పుస్తకాలను నేటికి అందజేయలేదని, బెస్ట్ అవైలేబుల్ పథకం కింద కొనసాగుతున్న ప్రైవేటు పాఠశాలలకు 3 కొట్ల 34 లక్షల 80,000 వేయిల పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే చెల్లించి, గత సంవత్సరం పిల్లలను తిరిగి అడ్మిషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకొవాలని కోరారు. ఇప్పటికీ కొంతమంది విద్యార్థుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు కాకపొవడంతో ప్రభుత్వం ఫీజులు చెల్లించక పొవడంతో సంవత్సరం, సంవత్సరానికి ఫిజు బకాయిలు పెరిగి పొతుండడం తో ఫిజులు చెల్లించాలని తల్లిదండ్రులను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వేధిస్తున్నా రన్నారన్నారు. పిల్లల వివరాలను అన్ లైన్ లో నమోదు చెసి వారి భవిష్యత్తును కాపాడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా బెస్ట్ అవలెబుల్ విద్యార్థుల పెండింగ్ వేతనాలను చెల్లించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి దారి తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, నాయకులు మాదాసి అబ్రహాం, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన పంగిడిపల్లి రోడ్డు



**నేటి సాక్షి కమలాపూర్ జూన్ 27:** కమలాపూర్ : హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం నుండి పంగిడిపల్లి వెళ్లే రహదారి గుంతలు పడి, అధ్వానంగా తయారై, ప్రయాణానికి ఇబ్బందిగా మారింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారంహాగత ఐదు ఆరు సంవత్సరాల నుండి ఈ రోడ్డును పట్టించుకున్న నాథుడు లేడు చిన్న చిన్న వర్షాలకి రోడ్డు పూర్తిగా బురద మాయమై పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ఈ రోడ్డులో అనేక మంది ప్రజలు ప్రయాణిస్తుంటారని , పంగిడిపల్లి ప్రజలు ఇలాంటి చిన్న చిన్న వర్షాలకి రోడ్లు ఇలా అయిపోయి అవస్థలు పడుతున్నారు . అని అన్నారు. ఇంకా బాగా వర్షాలు పడితే అంతే సంగతి 24 గంటలు నడిచే హెచ్ పి గ్యాస్ బండ్లు రాకపోకలతో రోడ్లు మరింత అధ్వానంగా ఉంటాయని, ప్రజలు తెలిపారు.హాఅని ఎన్ని ధర్నాలు చేసిన ఎంతమంది లీడర్లతో మాట్లాడిన ఎవరు పట్టించుకోవడం లేదని అన్నారు. వర్షాకాలం వస్తే చాలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ఆ రోడ్డు వెంట నడవాల్సిన పరిస్థితి వస్తుంది ఎక్కడ ఏ లారీ పడుతుందో ఏ ట్యాంకర్ కింద పడుతుందో అని భయపడాల్సి వస్తుంది. హెచ్.పీ గ్యాస్ ప్లాంట్ యాజమాన్యానికి చెప్పిన కూడా అప్పటి మందం మొరం పోయించి రోడ్డు బాగు చేయించాం అని చేతులు దులిపేసుకుంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా 108 ,104 లాంటి వాళ్లు రావడానికి కూడా భయపడుతున్నారు. రోడ్డు భయంతో ఆటో డ్రైవర్లు కూడా ఆటోలు సరిగా నడపలేక పోతున్నారు. దీంతో ప్యాసింజర్స్ కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. హన్మకొండ నుండి పంగిడిపల్లికి స్కూల్ పిల్లలు కాలేజ్ స్టూడెంట్స్‌హాకోసం వచ్చే ఒక్క బస్సు కూడా రోడ్డు బాలేనందుకు రావడం లేదు, ఎవరికి చెప్పిన మా పరిస్థితి ఎవరికి అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పంగిడిపల్లిహాఊరికి రోడ్డుని వేయాలనిహాప్రభుత్వానికి మనవి చేశారు.

**పాలకులు, అధికారుల పట్టింపు కరువు...**

మండలంలో రవాణా సౌకర్యం మెరుగుపడేందుకు రహదారుల నిర్మాణం దిశగా కృషి చేయాల్సిన పాలకులు, అధికారులు నిర్లక్ష్య వైఖరి కారణంగానే మండలంలోని రహదారులు అధ్వానంగా ఉన్నాయని, కొత్త రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడం తో మండలంలోని ప్రయాణికుల ప్రమాదకరంగా ఉన్న రోడ్లపై తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణాలు చేస్తూ.. గమ్యస్థానాలను చేరుకుంటున్నారు. సగానికి పైన గ్రామాలకు నేటికీ మట్టి రోడ్లు ఉన్నాయి. అవి వర్షాకాలంలో బురదమయంగా తయారవడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి మండలంలోని రహదారులను నిర్మించి రవాణా సౌకర్యం కల్పించాలని, బీటీ రోడ్లపై క్రేజీ వీల్స్ తిరగకుండా, ప్రవేటు వాహనాదారుల దోపిడీకి అడ్డుకట్ట వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా గాదె మహిపాల్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ టి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం భీమారం 55 డివిజన్ ప్రాంతానికి చెందిన గాదె మహిపాల్ మాదిగ ని హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా మరియు ఉపాధ్యక్షులుగా రామగిరి మనోజ్ తేజ మాదిగని నియమిస్తూ వినతి పత్రం జారీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాదిగ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ కీలకమైన జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు జాతి రీత్య ప్రయోజనాలకోరకు ముందుకు సాగుతూ అలాగే జులై 7న ఒంగోలులో జరిగే 31 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాదిగ మహా మేళా విజయప్రదం చెయ్యడం కొరకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్ మాదిగ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి ఎడ్ల ఉపేందర్ మాదిగ కాజీపేట మండల అధ్యక్షుడు కాళేశ్వరం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజును చెయ్యడమే కాంగ్రెస్ లక్ష్యం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**నేటి సాక్షి, కొడిమ్యాల 27 జూన్ :** రాబోవు రోజుల్లో రైతును రాజును చెయ్యడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు శుక్రవారం కొడిమ్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా విజయోత్సవ ర్యాలీలో అయన పాల్గొన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో 9000 వేయిల కోట్ల రూపాయలు రైతు భరోసా క్రింద రైతులకి పెట్టుబడి సహాయం అందించిందని అందులో భాగంగానే కొడిమ్యాల మండలంలో సుమారు 12 వేయిల మంది రైతులకు సుమారు 13 కోట్ల రూపాయల మొత్తం రైతుల అకౌంట్లో జమ చెయ్యడం జరిగిందని తెలిపారు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ 2 లక్షల లోపు చేశాం అని తెలిపారు అంతేకకా రైతులకు సబ్సిడీ ద్వారా పనిముట్ల పంపిణి సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం ప్రభుత్వం దేశం లోనే తెలంగాణ రాష్ట్రం ఉ ందని తెలిపారు ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి సి సి సభ్యులు గోగురి మహిపాల్ రెడ్డి,చిలువెరీ నారాయణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్లు రాజనర్సింగరావు, బండ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కడారి మల్లేశం,మ్యాకల మల్లేశం, పిడుగు ప్రభాకర్ రెడ్డి రాఘవ రెడ్డి,భూషణ్ రెడ్డి,ముత్యం శంకర్,ప్రసాద్, చంద్రమోహన్ రెడ్డి,జామల్పూరి రాజేశ్వరి రాజేందర్,కమలాకర్ రెడ్డి,కొండూరి రాజేష్,నర్సయ్య,అబ్బిడి లక్ష్మారెడ్డ, జితేందర్, అజయ్ గౌడ్,తిరుపతి రెడ్డి,గోల్కొండ రాజ, ముత్యం రెడ్డి, అజయ్ రెడ్డి, రాజమల్లు, మ్యాక రమేష్, అయిలయ్య, వినోద్ రెడ్డి, సాయి,సిరి,శేకర్ రెడ్డి, గాజుల శంకర్, అంజయ్య, బొక్కెన కిషన్, గణేష్,నగేష్,శ్రవణ్,జలంధర్, విక్రమ్, శ్రీకాంత్, నాగార్జున్, తిరుపతి, విజయ్,రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**మండలంలోని కె వడ్డేపల్లి పంచాయతీ పరిధిలోని అమ్మగారిపల్లి గంగమ్మ తల్లి ఆలయంలో నూతన వాటర్ ప్లాంట్ను ఎమ్మెల్యే ప్రారంభించారు ముందుగా పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి పూర్ణకుంభంతో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు అనంతరం గంగమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు అందజేశారు ఎన్ఆర్జిఎస్ నిధులతో సుమారు 8లక్షల 50 వేల రూపాయలతో నూతన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.వడ్డేపల్లి పంచాయతీలోని ప్రజలకు మంచి నీరు అందించాలని దృడ సంకల్పంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగింని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవలకు గుర్తింపు లేక పోయే..!

రాజీనామా చేసిన డోర్నకల్ యూత్ ప్రధాన కార్యదర్శి రేఖఅనిల్



**నేటి సాక్షి మహబూబాబాద్ నర్సింపహులపేట. భూక్యా రవినాయక్ జూన్ 27 :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్ పార్టీకి రాజీనామా నియోజక వర్గంలో పార్టీ ,కొందరు నాయకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక రాజీనామా చేస్తున్నట్టు వెల్లడి.. రేఖ అనిల్గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఎనలేని సేవలు పార్టీ కోసం పనిచేసే వ్యక్తికే గుర్తింపు లేనప్పుడు పార్టీలో పనిచేయడం ఎందుకు పెత్తనం ఒక్కరిది కష్టపడిన వ్యక్తిలు ను పక్కన పెట్టిస్తున్న పది సంవత్సరాలు కష్టపడిన పార్టీల కార్యకర్తలను పక్కన పెట్టేసి నిన్నకాక ఎలక్షన్ ముందు వచ్చిన లీడర్లకు పగ్గాలు ఇవ్వడం డోర్నకల్ నియోజకవర్గంలో కార్యకర్తలు వాబోతున్నారు ప్రజలలో వెళ్లాలంటే చెప్పిన హామీలు అమ్ములు కాక ప్రజలు తిరగబడుతున్నారని అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లో నిరుపేద కుటుంబానికి చెందిన ఓ ఇద్దరికి ఇండ్లు ఇప్పించలేని పరిస్థితుల్లో పార్టీలో ఉండి ఏం లాభంనర్సింహుల పేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లో అర్హులకు ఇవ్వకుండా ఏక పక్ష ధోరణి నీ అవలంబిస్తున్న విధానం పై ఆగ్రహం.. వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్. మండలంలో రేఖ అనిల్ నాయకత్వాన్ని బలపరుస్తూ కొన్ని గ్రామాల అధ్యక్షులు మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం మరి కొద్ది రోజుల్లో మరో గ్రామానికి చెందిన మరో యువ నాయకుడు రాజీనామా చేస్తున్నట్లు వినికిడి చూద్దాం మరి కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతుందో. వేచి చూడాల్సి ఉ ందని డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు

# శిలాఫలకాలపై ఉన్న మోజు ఇళ్లు కట్టించడంలో లేదు

రసమయి ఆరోపణలపై కాంగ్రెస్ నేతల ఆక్షేపణ



**నేటి సాక్షి, బెజ్జంకి :** నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇవ్వడంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పూర్తిగా విఫలమయ్యారని బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం బెజ్జంకి మండల కేంద్రంలో ఆయన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు శిలాఫలకాలపై ఉ న్న మోజు ఆ పనులు పూర్తి చేయించడంపై లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట శిలాఫలకాలు వేయించుకున్నారే తప్ప ఎక్కడ ఇళ్లు నిర్మించిన పాపాన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేస్తుంటే కంటగింపు తో రసమయి పేదలకు ఇళ్లు మంజూరు చేయడంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే ఇళ్లు మంజూరు చేసినట్టుగా రసమయి ఆరోపించడాన్ని రత్నాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడం చేతకాని బాలకిషన్ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు ఇస్తుంట అడ్డుపడటం దుర్మార్గమని ఆయన నిందించారు. రసమయి ఆరోపణల్లో లేశమాత్రం కూడా వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరైనట్టు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేని రసమయి బాలకిషన్ తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యే కవ్వంపల్లిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పథకాలను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే కట్టబెట్టిన విషయం మర్చిపోయి ఆ పార్టీ నేతలు నీతులు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఆయనఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలు తగిన బుద్ధిచెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ, వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సెల్ ,బీసీ సెల్ ,కిసాన్ సెల్ , మైనార్టీ సెల్, మహిళా విభాగం, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, అనుబంధ సంఘాల నాయకులు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

- **వ్యవసాయం రైతాంగానికి 1,05,266 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం**
- **సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు.. గణపురం రాజు ఆధ్వర్యంలో...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కలుగుదీరిన ఏడాది ఉన్నారా కాలంలోనే అన్నదాతల ఆత్మ గౌరవాన్ని రైతుల చెమట చుక్కలకి ప్రజా ప్రభుత్వం అందించిన భరోసాగా అభివర్తొమ్మిది రోజులలోనే 9 వేల కోట్ల రూపాయలను సుమారు 70 లక్షల పదకొండు వేల 984 మంది రైతుల ఖాతాల్లో జమ చేసినందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి పట్ల ఆశిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పెద్దపులి నాగారం గ్రామంలో.. పాలాభిషేకం చేసిన అనంతరం రైతులకు మిఠాయిలు పంచుతూ రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు పెద్దపులి నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు, ఈ యొక్క కార్యక్రమంలో.. ఇందిరమ్మ కమిటీ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# గన్నేరువరం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్



**నేటిసాక్షి, గన్నేరవరం,(బుర్ర అంజయ్య గౌడ్):** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని గన్నేరువరం పోలీస్ స్టేషన్ను శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభమ్ నగరాలె పూలమొక్కను అందించి కమీషనర్కు స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గార్డు అందించిన గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ హాజరు ఉన్న సిబ్బంది పరేడ్ను పర్యవేక్షించి, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, కేటాయిం చబడిన రెయిన్ జాకెట్ వంటి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ శాశ్వత భవన నిర్మాణం కొరకు ప్రభుత్వం కేటాయించిన ఎకరం పది గుంటల భూమిని పోలీసు కమీషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ CCTNS లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ – 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపారు. వాటికి గల కారణాలను తెలుసుకొని, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. గన్నేరువరం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం నగరాలే, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. సదన్ కుమార్ , గన్నేరువరం ఎస్సై జి నరేందర్ రెడ్డి లతో పాటు ఇతర అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
శనివారం
28 జూన్ 2025


# ప్రజా పాలన కాదు విధ్వంస పాలన సాగుతోంది

- నూతన షాపుల కుల్చివేతల భాధ్యులపై చర్యలు తీసుకోవాలి.
- బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి.
- న్యాయం జరిగేంతా వరకు అండగా బిఆర్ఎస్ పార్టీ.



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రామగుండం నియోజకవర్గంలో ప్రజా పాలన అంటూ విధ్వంస పాలన చేస్తున్నారనీ. సుందరీకరణ అభివృద్ధి పేరిట చిరు వ్యాపారులు దుకాణాలు తొలగిస్తు జీవనోపాధి లేకుండా చేస్తూ పెదవారి జీవితాలను కాంగ్రెస్ పాలకులు రోడ్డున పడవేస్తున్నరని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరిఖని చౌరస్తా సమీపంలో రోడ్డు వెడల్పు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో షాపులను కోల్పోయిన వారికి ప్రత్యాహ్నయంగా కల్పించిన స్థలంలో ఆ షాపుల యజమానులు వేసుకున్న షెడ్లను సోమవారం మున్సిపల్ అధికారులు కూల్చివేయడంతో . శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ అధికారులు కూల్చిన షెడ్లను పరిశీలించారు. సంబంధిత బాధితులతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. మాట్లాడుతూ. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని చిరు వ్యాపారులంతా తమ దుకాణాలు మున్సిపల్ అధికారులు ఎప్పుడు కుల్చుతారో అన్న భయంతో బతుకుతున్నారని అన్నారు. దుకాణాలు కుల్చడం. కూల్చిన వాటిని నిర్మించడం మళ్ళీ వాటిని కూల్చడం ఇదేనా ప్రభుత్వ పని అని ప్రశ్నించారు. చిరు వ్యాపారులను షెడ్లను కూల్చిన విషయంలో ఎవ్వరు బాధ్యత వహిస్తారు. వీరికి ఎవ్వరు న్యాయం చేస్తారని ధ్వజమెత్తారు. దుకాణాలు ఎవ్వరు ఇక్కడ నిర్మించుకోమని చెప్పారు అని బాధితులను తాము అడుగగా, తమకు షాపింగ్ కాంప్లెక్స్ పూర్తి అయ్యేవరకు 6 నెలల పాటు ఇక్కడ షాపులు వేసుకోమని మహంకాళి స్వామి, ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ చెప్పారని అన్నారు. ఇక్కడ దుకాణాలు నిర్మాణం చేసుకోండి అని చెప్పడంతోనే దాదాపు లక్ష రూపాయల వరకు ఖర్చు చేసి షెడ్లను వేసుకున్నారని. దాదాపు నెల రోజులుగా ఇక్కడ నిర్మాణ పనులు జరుగుతుంటే మాట్లాడని మున్సిపల్ అధికారులు దుకాణాలు పూర్తి అయ్యాకా అర్థంతరంగా వచ్చి షెడ్లను కూల్చడం ఎంటనీ ప్రశ్నించారు. 12 మందికి జరిగిన నష్టానికి బాధ్యులేవ్వరని వారికి నష్టపరిహారం చెల్లించాలని సంబంధిత మున్సిపల్ అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామగుండం లో కూల్చివేతల పాలన ఆపాలన్నారు. అనంతరం బాధితులతో కలిసి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల మూలంగా, కార్పొరేషన్ అధికారుల సమన్వయ లోపం కారణంగా నష్టపోయిన చిరు వ్యాపారులకు నష్ట పరిహారం ఇచ్చి, వారికి ప్రత్యామ్నాయంగా వ్యాపారాలు చేసుకోవడానికి స్థలం చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, నారాయణ దాసు మారుతి, జె.వి.రాజు కల్వచర్ల కృష్ణవేణి, ఐత శివ కుమార్,బోడ్డుపల్లి శ్రీనివాస్ అచ్చె వేణు తోట వేణు బొబ్బిలి సతీష్ దొమ్మేటి వాసు, సట్టు శ్రీనివాస్, బుర్ర వెంకన్న కొడి రామకృష్ణ కుమార్ నాయక్ ఆవునూరి వెంకటేష్ కిరణ్ జీ, తిమోతి, ఆడెపు శ్రీనివాస్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# టపాసుల కేసులో 16 మంది కి బెయిల్ మంజూరు

- ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసిన లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
- మిగిలిన 17 మందికి విజయవాడ హైకోర్ట్ లో ముందస్తు బెయిల్ మంజూరు



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** టపాసులు సంఘటన కేసులో లక్కిరెడ్డిపల్లి లో అక్రమంగా నమోదయిన 19 మంది వైఎస్ఆర్ సిపి నేతలకు శుక్రవారం విజయవాడ హైకోర్టు తో పాటు లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.కేసులో రిమాండ్ లో వున్న అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు, లక్కిరెడ్డిపల్లి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి గారితో పాటు మరో వ్యక్తి మండ్ల సుబ్బరాయుడు కి లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. వీరితోపాటు కేసులో ఉన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి గారి తో పాటు 15 మందికి శుక్రవారం విజయవాడ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అక్రమ కేసుల్లో భాగంగా ప్రభుత్వం అడ్డగోలుగా పోలీసులను వాడుకుని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే ఎంపీపీ సుదర్శన్ రెడ్డి నీ అరెస్ట్ చేయడం తో కోర్ట్ బెయిల్ మంజూరు చేయడంతో ప్రజాక్షేత్రంలో న్యాయమే గెలిచిందని పలువురు వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని, తప్పుడు కేసులు పెట్టీ భయభ్రాంతులకు గురిచేయాలనుకోవడం వారి చేతగానితనంగా అభివర్ణించారు. ప్రజలు కు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో దృష్టి సారించాలని యిలా తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని పలువురు వైఎస్ఆర్సీపీ నేతలు పేర్కొంటున్నారు.

# ఆర్గనైజింగ్ క్రైమ్స్ పై దృష్టి పెట్టండి-వరంగల్ పోలీస్ కమిషనర్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ఆర్గనైజింగ్ క్రైమ్స్ కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితి వదలొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ టాస్క్ ఫోర్స్ పోలీసులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ శుక్రవారం టాస్క్ ఫోర్స్ కార్యాలయాన్ని తొలి సారిగా సందర్శించారు. టాస్క్ ఫోర్స్ కార్యాలయమునకు చేరుకున్న సీపీకి టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ మొదటగా టాస్క్ ఫోర్స్ కార్యాలయం పరిసరాలను పరిశీలించిన అనంతరం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకోవడం తో పాటు టాస్క్ ఫోర్స్ అధికారులు ఎలాంటి విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి నేరగాళ్ళ పట్టుకున్నారు మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చట్టా వ్యతిరేక చర్యలకు పాల్పడే వ్యక్తుల సమాచారం కోసం బలమైన ఇన్ఫార్మర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించాలని టాస్క్ ఫోర్స్ లో క్వాలిటీ వర్క్ కావాలని, నేరానికి సంబందించి మూలలకు వెళ్ళి నేరస్తులను పట్టుకోవాలని, తప్పుడు చర్యలకు పాల్పడితే టాస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టు బడుతామని నేరస్థులకు భయం కలిగిస్తూనే ప్రజలకు టాస్క్ ఫోర్స్ పోలీసులపై నమ్మకం, గౌరవాన్ని పెంపోందించాలని, అలాగే టాస్క్ ఫోర్స్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని అలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిషా ముక్త్ భారత్ అభియాన్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** డా. వై.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదురుకుప్పం నందు ప్రిన్సిపల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద అధ్యక్షతన ఎన్.ఎస్.ఎస్ విభాగం, ఐ.క్యూ.ఏ.సి పర్యవేక్షణ లో "నిషా ముక్త్ భారత్ అభియాన్"కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. దేశం లో మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాల నే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "నిషా ముక్త్ భారత్ అభియాన్" కు మద్దతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉప న్యాసాలు ఇచ్చారు. మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకతను వివరించారు. మాదకద్రవ్యాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చాగోష్ఠి నిర్వహించారు. పలువురు విద్యార్థులు మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల లో మరియు సమాజం లో మాదకద్రవ్యాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించబడింది. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు ఐ.క్యూ.ఏ.సి సమన్వయ కర్త ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. చివరగా కళాశాల నుండి భారతం మిట్ట సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# జీవో నం.49ను వెంటనే రద్దు చేయాల్సిందే



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 27 :** ఉట్నూర్. పట్టణంలోని పీఎంఆర్సీ భవనంలో శుక్రవారం రోజు నా ఆదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ఆదివాసీ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాలోని 3 లక్షల 75 వేల ఎకరాల అటవీ భూమిని కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 30వ తేదీన జీవో (జీవో నెం.49) జారీ చేసిందని, దీని వలన గిరిజనులు మరియు గిరిజనేతరులు ఎంతో ఆందోళన చెందుతున్నారని తెలియజేశారు. కవ్వాల్ అభయారణ్యం మరియు తాడోబా అభయారణ్యం మధ్యలో ఉన్న ఆ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వుగా ఫారెస్ట్ అధికారులు ప్రకటిస్తే భవిష్యత్తులో రోడ్లు నిర్మించలేని పరిస్థితి వస్తుందని, గ్రామాలకు గ్రామాలను ఖాళీ చేయాల్సిన పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామసభలను గాని ప్రజా ప్రతినిధులను గాని సంప్రదించకుండా ఏకపక్షంగా, లోపాయికారిగా, లోపభూష్టంగా జారీ చేసిన ఈ జీవోను రద్దు చేయాల్సిందే అని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు. మాట్లాడుతూ జీవో నెంబర్ 49 జారీ చేశాం కానీ గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వలేదని గెజిట్ నోటిఫికేషన్ ను నిలుపుదల చేస్తామని హామీ ఇచ్చారు.కానీ ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు జీవో (జీవో నెం.49)ను రద్దు చేయాల్సిందే అని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఆదివాసులతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్మిస్తామని, ప్రభుత్వం దిగిరాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఎమ్మెల్సీ దండే విఠల్, శాసన సభ్యులు కోవ లక్ష్మి, బొజ్జు పటేల్, కలెక్టర్లు వెంకటేష్ ధోత్రే, రాజర్షి షా, డీఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రెవాల్, ఐటిడిఎ పిఓ కుష్బూ, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరిని పరామర్శించిన సహచర విలేఖరులు



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** జగిత్యాల జిల్లా వెల్గటూరు మండల ఆంధ్రప్రభ విలేఖరి జూపాక కిరణ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా శుక్రవారం ఎండపల్లి మండల విలేఖరులు కిరణ్ ను కలిసి పరామర్శించి మనో ధైర్యం అందించారు. కిరణ్ ను కలిసిన వారిలో మన తెలంగాణ ఎండపల్లి మండల విలేఖరి నాగసముద్రాల శ్రీనివాస్ విశ్వకర్మ, ఆంధ్రప్రభ ఎండపల్లి మండల విలేఖరి తోడేటి మల్లేశం గౌడ్, నేటి సాక్షి ఎండపల్లి మండల విలేఖరి మహ్మద్ రియాజ్, పల్లవి విలేఖరి పోడేటి శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు.

# శ్రీ శక్తి పీఠంలో 2వ రోజు అంగరంగ వైభవంగా వారాహి దేవీ నవరాత్రులు ఉత్సవాలు

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని రాయల చెరువు లో వెలసిన శ్రీ శక్తి పీఠం నందు శుక్రవారం 2 వ రోజు శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగింది కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు రెండవ రోజు శ్రీ లక్ష్మీవారాహీ దేవి రూపములో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.శ్రీ లక్ష్మీవారాహీ దేవికి దర్బారు సేవ నిర్వహించారు. రెండవ రోజు 8000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో శక్తిపీఠం కార్యనిర్వహక బృందం భక్తులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి,వేమనపల్లి :** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వేమనపల్లి మండలంలో శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు.నీల్వాయి గ్రామపంచాయతీలోని కస్తూర్బా బాలికల విద్యాలయానికి రూ.66 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణం పనులకు,నూతనంగా ప్రారంభించనున్న ఇంటర్మీడియట్ ఎంఎల్ టి తరగతి గదుల ప్రారంభోత్సవాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలసి శంకుస్థాపన చేశారు.అనంతరం విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడుతూ మంచిగా చదువుకోవాలని చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని చదువుతో జ్ఞానం వస్తుందని జ్ఞానంతో ధైర్యం వస్తుందని మీకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థినులకు సూచించారు.అనంతరం వేమనపల్లి మండల కేంద్రంలో సుమారుగా రూ.2కోట్ల 48లక్షల నిధులతో వ్యయంతో పూర్తియైన 33/11కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు భాగంగా ఈ ఆధునిక సదుపాయాన్ని నిర్మించామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఉత్తమ్,జీఈసీవో యశోధర,ఎడిఈ రవికుమార్,ఎంపీడీవో కుమార స్వామి,తహసిల్దార్ సంధ్యారాణి,ఏఈ దీక్షిత్,ఎంఈఓ శ్రీధర్ రెడ్డి,ఎస్ హెచ్ ఓ మయూరి,మాజీ జెడ్పిటిసి ఆర్.సంతోష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య,ఒడిల రాజన్న,గాలి మధు,నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.